ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
ప్రతివారమూ ప్రకటింపబడే
పొట్టికథలు, వ్యంగ్యచిత్రాలు
మీకు గిలిగింతలు పెడతాయి
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 46

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 16-5-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఉత్పత్తులకు
పెంటజ్ మాల్
(శెట్లోవా తెలుగు)
1. వీధ్రతను త్వరగా తగ్గించును.
2. వాపునిత్యాతి గుండెల మంట పోటు వుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగి
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 131
విజయవాడ - 1.

దక్షిణకొరియాలో ఆకస్మిక సైనిక విప్లవం: మంత్రిమండలి అరెస్టు

ప్రభుత్వకార్యాలయంపై పెద్దపెట్టున కాల్పులు: దేశపరిపాలన సేనాధిపతుల వశం

కమ్యూనిస్టులను ప్రతిఘటించి దేశాన్ని సంఘటితపరచడమే తమ సంకల్పమని సేనాని ప్రకటన

50 వేల అమెరికన్ సేనల సంసిద్ధత

సేవూల్, మే 16: దక్షిణకొరియా ప్రభుత్వాధికారం సైన్యాధికారుల కైవసమయినట్లు సేవూల్ రేడియో ప్రకటించింది. పరిపాలనానిర్వహణకు సైనిక మండలి ఒకటి ఏర్పడినట్లుకూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఇంతవరకూ అధికారంలో వున్న మంత్రిమండలి సభ్యులూ, ఇతర రాజకీయనాయకులూ చాలామంది నిర్బంధంలో వుంచబడ్డారు. ప్రధానిని ఆయన యింటిలోనే నిర్బంధించారు.

కేంద్రప్రభుత్వ కార్యాలయ భవనాలచుట్టూ ఒక అరగంటకు పైగా పెద్దపెట్టున కాల్పులు జరిగినవిమ్మట ఈ ప్రకటన జరిగింది. కాల్పులలో కొందరు హతులైనట్లుకూడా అనుకొంటున్నారు.

ఈ సైన్యాధిపతులు కమ్యూనిస్టు వ్యతిరేకులు, పడిపోయిన ప్రభుత్వం డెమొక్రాటిక్ పార్టీది. డాక్టర్ జాన్ చాంగ్ నాయకత్వాన ఆ పార్టీ నిరుడు ఏప్రిల్‌లో ప్రభుత్వాన్ని చేపట్టింది. అంతవరకూ అధికారంలో వున్న డాక్టర్ సింగ్మన్‌రీపై తిరుగుబాటుచేసే, ఆ పార్టీకూడా అధికారానికి వచ్చింది.

తమ తిరుగుబాటు విజయవంతమై, అధికారం హస్తగతం అయిన వెంటనే సైనికమండలి ఒక ప్రకటన చేసింది; కమ్యూనిస్టు వ్యతిరేకులైన 'స్వతంత్ర ప్రపంచ' మిత్రులందరితో దృఢమైన సన్నిహిత సంబంధాలు పెట్టుకొనటమే తమ ప్రభుత్వధ్యేయమని అందులో తెలిపారు. కమ్యూనిస్టు వ్యతిరేకమైన బలిష్ఠ పౌర పరిపాలనా వ్యవస్థ ఏర్పడటంతోటే పరిపాలనా బాధ్యతలను దానికి అప్పగించి వేయటమవుతుందని కూడా వెల్లడించారు.

తెల్లవారకట్ల చిరుచీకటిలో సైనికులు సేవూల్ రేడియోనూ ప్రభుత్వ భవనాలనూ ఆక్రమించుకొన్నారు.

ఆ వెంటనే ఈ తిరుగుబాటుకు అధ్యక్షం వహించిన జనరల్ చాంగ్ నూన్, కమ్యూనిజానికి వ్యతిరేకం గా దేశం దృఢవైఖరిని వహించేటట్లు చెయటమే తిరుగుబాటు లక్ష్యమనీ, తిరుగుబాటు విజయవంతమైనదనీ, ప్రజలు యథాప్రకారం వారి వారి పనులకు వెళ్ళవచ్చుననీ రేడియో ద్వారా దేశానికి తెలియజేశారు.

సైనికమండలి చేసిన ప్రకటనలో, ప్రధాని చాంగ్ కమ్యూనిజంపట్ల దృఢమైన వైఖరి వహించక పోయినందువల కలిగిన అసంతృప్తే తిరుగుబాటుకు కారణమని పేర్కొన్నారు.

సైనికమండలికి జనరల్ చాంగ్ నాయకుడుగా వున్నప్పటికీ, తిరుగుబాటుకు అసలు నాయకులు యువకులైన కర్నల్ అని అభిజ్ఞవర్గాలు అంటున్నారు.

సైనికమండలి ప్రకటనలో ఇంకా ఇట్లావుంది. ప్రజలదారిద్ర్యాన్ని నిత్యాన్వేషించి, జీవన ప్రమాణాలను పెంపొందించటమే కొత్త ప్రభుత్వం తక్షణ కర్తవ్యంగా పెట్టుకొన్నది. ఈ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి ప్రణాళికలోని ఆశయాలన్నిటినీ పాటిస్తుంది. వెనుకటి ప్రభుత్వాలు చేసుకొన్న అంతర్జాతీయ ఒప్పందాల కన్నిటికీ కట్టుబడివుంటుంది. సాయుధ దళాలు రాజకీయాలలో కలగచేసుకోకుండా చాలాకాలం ఓపికపట్టి పూరుకున్నాయి. ప్రధాని చాంగ్ అసమర్థ, అవినీతి పరిపాలనలో దేశం మరి హీనస్థితికి పోతుంటే ఇక చూసూ పూరుకొనటానికి వీలులేదని లోచింది అందుచేతనే ఈ తిరుగుబాటు చేశాయి. ప్రజలంతాదీనికిపూర్తిగా తోడ్పడి క్లిష్ట కాలాన్ని అధిగమించాలి.

కొరియాలోని అమెరికన్ సర్వసేనాని, తమ 50 వేల సైన్యాన్ని సమాయత్తమై వుండవలసిందిగా వుత్తరువుచేశారు. తిరుగుబాటు వల్ల ఏర్పడిన పరిస్థితిని సమీక్షించటానికి ఉన్నత సైన్యాధికారుల సమావేశం ఏర్పాటు చేశారు.



హైదరాబాదులో 'రవీంద్రభారతి'కి ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపినప్పుడు ఆంధ్ర గవర్నర్ శ్రీ నవాబ్ విశ్వకవి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

లావోస్‌సమస్యపై జెనీవా సభ: పాశ్చిమరాజ్యాల ఏకీభావం

భారత బ్రిటన్‌ల రాజీకృషి సఫలం: సిహనౌక్ అధ్యక్షత వహించే సూచన

జెనీవా, మే 16: ఎప్పటికప్పుడు వాయిదాపడుతూ వచ్చిన లావోస్‌మహాసభను నేటిరాత్రి భారతకాలమానం ప్రకారం తొమ్మిదిన్నరగంటలకు ప్రారంభించేందుకు ఎట్టకేలకు నిర్ణయించారు.

వివిధదేశాల రాజనీతిజ్ఞులు నాలుగురోజులపాటు ఎడితెరిపి లేకుండా చర్చలు జరిపినమీద లావోస్ భవిష్యత్తు నిర్ణయించేందుకై మహాసభ ప్రారంభించాలని పాశ్చిమరాజ్యవర్గాలు నిర్ణయించినవి. బాన్‌టమ్ ప్రభుత్వ పతినిధివర్గం అభ్యంతరాలను ఖాతరుచెయ్యలేదు.

లావోస్ మహాసభలో పథెట్ లావో ప్రాతినిధ్యసమస్యపై భారత్, బ్రిటన్‌లు రూపొందించిన రాజీపథకానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రస్క్ సమ్మతించడంతో సభాప్రారంభానికి అవరోధాలు తొలగిపోయినవి.

గురువారం రాత్రి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించేందుకు బ్రిటన్, రష్యాలు నిర్ణయించినవి.

పూర్వపు జెనీవామహాసభ సహాధ్యక్షులు దేశాలైన బ్రిటన్, రష్యాల విదేశాంగ మంత్రులు లార్డ్‌హోమ్, శ్రీ ఆండ్రీ గ్రోమికో నిన్న క్రింది ప్రకటన చేశారు: "లావోస్ సమస్యా పరిష్కారానికి అంతర్జాతీయ మహాసభ ప్రథమ సమావేశాన్ని మంగళవారంనాడు గ్రీన్‌విచ్ కాలమాన ప్రకారం మే 16 సాయంకాలం ఐదుగంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి 9-30 గంటలకు జరిపేందుకు సహాధ్యక్షులు ఉభయులు నిర్ణయించారు.

"పేర్కొన్న ప్రభుత్వాలు వ్యక్తిగత హోదాలో ఆహ్వానించగల లావోస్ ప్రతినిధులను (రిప్రజెంటేటివ్‌లు) మహాసభలో పాల్గొనవ నివ్వాలనికూడా నిర్ణయమైనది.

"ఈ మహాసభ కేవలం లావోస్ సమస్య అంతర్జాతీయ అంశాలకు సంబంధించినదేనని సహాధ్యక్షులు భావిస్తున్నారు."

కమ్యూనిస్టు అభిమానులైన పథెట్ లావోస్ ప్రతినిధులతో అమెరికన్‌లు కూడా మహాసభలో కలసి కూర్చుకొనేందుకు ఈ (రాజీ) పథకాన్ని తయారు చేసినారని, ఎక్కువగా భారత, బ్రిటిష్ ప్రతినిధివర్గాల కృషిపై ఇది తయారైందని పాశ్చాత్య వర్గాలు తెలియజేసినవి.

లావోస్ ప్రభుత్వ ప్రతినిధివర్గాల కంటె పథెట్ లావో ప్రతినిధులకు తక్కువ హోదా యివ్వకపోతే మహాసభలో తాము పాల్గొనబోమని అమెరికనులు వాదిస్తూ వచ్చారు. ఇండో-బ్రిటిష్ పథకంవల్ల ఈ అవరోధం తొలగిపోయింది.

మిశ్రమ మంత్రివర్గ స్వరూపంపై వ్యాఖ్య

చతుర్దశిరాజ్య మహాసభ లావోస్ సమస్యకు సంబంధించిన అంతర్జాతీయ అంశాలనే చర్చిస్తుందని సువిదితం, సుస్పష్టం చేసివున్నందువల్ల ఈ మహాసభలో పథెట్ లావో ప్రతినిధులు పాల్గొన్నంతమాత్రాన లావోస్‌లో మున్ముందు ఏర్పడగల మిశ్రమ ప్రభుత్వంలో వారు సరాసరి తీసుకోబడగలరనే పూచీకత్తు ఏమీ లేదని ఒకవర్గం వ్యాఖ్యానించింది. మంత్రివర్గ నిర్మాణమనేది కేవలం అంతరంగిక సమస్య అనీ, లావోషియనులే దానిని పరిష్కరించుకోవాలని అన్నారు.

సిహనౌక్‌కు అధ్యక్షస్థానం

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్, నీస్‌నుంచి యిక్కడకు చేరుకుని, మహాసభకు అధ్యక్షతవహించడానికి వీలుగా ప్రారంభ సమావేశం సాయంకాలం ఏర్పాటు చేయబడిందంటున్నారు.

బాన్‌టమ్ ప్రభుత్వ ప్రతినిధులు బహిష్కరించినప్పటికీ మహాసభ కార్యక్రమం కొనసాగిపోగలదని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నవి.

నేటి సమావేశం మొదట అనుకొన్నట్లు ఏదో లాంఛనంగా జరిగేదికాదని, ముఖ్య చర్చలకు, సమగ్రసంప్రతింపులకు వెంటనే ఉపక్రమించ గలదని తెలియవచ్చింది.

బాన్‌టమ్ ప్రభుత్వ ప్రతినిధివర్గం ఉపనాయకుడు శ్రీ న్యాసిలోనే ఒక ప్రకటన చేస్తూ, తమదే చట్టబద్ధమైన లావోస్ ప్రతినిధివర్గమనీ, తమతో సమానమైన ప్రతిపత్తితో మరే యితర లావోషియన్ ప్రతినిధివరం మహాసభకు వచ్చినా తాము వచ్చేదిలేదని ఖండితంగా చెప్పారు. ఉపనాయకుని ప్రకటన వెలువడిన మీదట నాయకుడు శ్రీ లీయామ్ ఇన్నిసింగామ్ జెనీవా చేరుకొన్నారు.

రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం బాన్‌టమ్‌దేనని, లావోస్‌తిరుపున మాట్లాడగల అధికారం దానికిమాత్రమేకలదని అమెరికా ప్రతినిధి గత రాత్రి జెనీవాలో ప్రకటించారు.

మహాసభ విఫలమైతే

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సరోత్తమ్ సిహనౌక్ నిన్న నీస్‌లో (ఫ్రాన్సు) విలేఖరులతో ముచ్చటిస్తూ లావోస్ మహాసభ విఫలమైతే లావోస్‌లో ప్రత్యక్షసైనిక జోక్యం తప్పదని, అది ఆగ్నేయ ఆసియా అంతటికీ వ్యాప్తిచెంది మొత్తం ప్రపంచానికే ముప్పు తెచ్చిపెట్ట గలదని హెచ్చరించారు.

వాషింగ్టన్, (లావోస్) మే 15: నేడిక్కడ లావోస్ శాంతిచర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది.

యుద్ధవిరమణ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తివివరాలు చర్చనీయాంశాలలో మొదటిది కొదగునని వియన్‌తియన్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పథెట్ లావో, సోవన్నఫౌమా ప్రతినిధులు వ్యతిరేకించడంతో ప్రతిష్టంభన ఏర్పడింది.

జూన్‌లో కెనెడీ కృశ్చేవ్ సమావేశం?

పామ్‌బీచ్ (ఫ్లారిడా), మే 16: అమెరికా అధ్యక్షుడు కెనెడీ, రష్యా ప్రధాని కృశ్చేవ్‌ను 'త్వరలో' కలుసుకొనే విషయమై ఒక వారంరోజులలో ఖచ్చితమైన నిర్ణయం జరుగుతుందని నిన్న ఇక్కడ తెలియనచ్చింది. ఈ సమావేశం స్టాక్‌హోంలోగాని, వియన్నాలోగాని జరగవచ్చునని అనుకొంటున్నారు.

ప్రస్తుతం అట్టి సమావేశానికి సన్నాహాలేమీ లేవని అధ్యక్షుని పత్రికా కార్యదర్శి అన్నారు. కాని ఆ 'ప్రస్తుతం' అనేదానిని వివరించటానికి ఆయన నిరాకరించారు.

ఆయన అట్లా అన్నప్పటికీ ఈ సమావేశం గురించి ఆలోచన వున్నమాట నిజమేనని గట్టిగా తెలుస్తోంది. శ్రీ కెనడీ ఫ్రాన్సు అధ్యక్షుడు డీగాల్‌ను కలుసుకొనటానికి ఈ నెలాఖరున పారిస్ వెడుతున్నారు. అటుపిమ్మట ఆయన శ్రీ కృశ్చేవ్‌ని కలుసుకొనేందుకు స్టాక్‌హోంగానీ, వియన్నాగానీ వెళ్ళవచ్చునని భావించబడుతోంది.

శ్రీ కెనడీతో సమాలోచనలకు తనకు అభ్యంతరం ఏమీలేదని శ్రీ కృశ్చేవ్ మాస్కోలోని అమెరికా రాయబారికి సూచించివుంటారనీ, దానిపైనే ఈ ఆలోచన వచ్చివుంటుందనీ అనుకొంటున్నారు. అయితే ఈ 'యిద్దరు పెద్దల' సమావేశం అవటం గురించి మిగతా పాశ్చాత్య మిత్రదేశాల అభిప్రాయం ఏమిటో అమెరికా ప్రస్తుతం తెలుసుకొంటూ వుండే వుండవచ్చు.

శ్రీ కెనడీ శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకొనేందుకు ఉన్ముఖుడు కావటానికి ప్రధానకారణం జెనీవాలో అణ్వస్త్ర పాటవపరీక్షల బహిష్కారం గురించి జరుగుతూవున్న సంప్రతింపులలో ప్రతిష్టంభనం ఏర్పడటమేనని విశ్వసించబడుతున్నది. ఆ సంప్రతింపులు సఫలమయే అవకాశం వున్నదా, లేదా అనేదానిని అధ్యక్షునికి ఇష్టంలేదు. కాని ఆ సంప్రతింపులకు ఒక గడువునైనా పెట్టాలని ఆయనపై వొత్తిడి వస్తున్నది.

నదీజలాల సమస్యపై ఢిల్లీలో మైసూరు చర్చ

నెలాఖరున జరిగే సూచన: ఎగువకృష్ణ ప్రాజెక్టుపై పట్టుదల

బెంగుళూరు, మే 15: కృష్ణా గోదావరి నదీజలాల విషయంలోను, గుల్జారీలాల్ నందా నియామకం విషయంలోను మైసూరు ప్రభుత్వ అభిప్రాయాలను మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి, పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ హెచ్. కె. వీరన్నగౌడ్‌లు కేంద్రప్రభుత్వానికి త్వరలోనే వివరించగలరని తెలుస్తున్నది.

ముఖ్య మంత్రి శ్రీ బి. డి. జెట్టి ఈ నెల 19 వ తేదీన జాతీయ అభివృద్ధి సంఘ సమావేశంలో పాల్గొనేందుకు గాను న్యూఢిల్లీ వెళుతున్నారు. ఈ అదనులోనే ఆయన కేంద్రానికి నదీజలాల విషయంలో, గుల్జారీలాల్ నందా నియామకంపైనా తమ ప్రభుత్వాభిప్రాయాలను తెలియచేయగలరనుకుంటున్నారు. నేడు జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో విలేఖరులు గుల్జారీలాల్ నందా నియామకంపై మైసూరు అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రయత్నించారు. కాని ముఖ్యమంత్రి ఏ విధమైన అభిప్రాయాన్నీ వెల్లడించ నిరాకరించారు.

అయితే ఎగువ కృష్ణా ప్రాజెక్టు ఇదివరకే అనుకున్నది కాబట్టి గుల్జారీలాల్ నందా నివేదిక కొరకు ఎదురుచూడకుండా వెంటనే పని ప్రారంభించటానికి మైసూరు ప్రభుత్వం ఒత్తిడి చేయగలదని అధికారవర్గాలనుండి తెలుస్తున్నది.

కావేరీ నదీజలాల వివాదం విషయాన్నికూడ శ్రీ గౌడ్ కేంద్రప్రభుత్వంతో చర్చించగలరని తెలుస్తున్నది.

మైసూరు భూసంస్కరణలకు సంబంధించిన విషయాలను ప్రణాళికా సంఘంతో చర్చించేందుకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కడిదల్ మంజప్ప వారాంతానికి ఢిల్లీలో ఉంటారు. భూసంస్కరణల చట్టంపై సంయుక్త ప్రత్యేక సంఘ నివేదికను ప్రభుత్వం ఇదివరకే ప్రణాళికా సంఘానికి పంపి ఉన్నది.

ఒప్పందాల పవిత్రతను ఉభయులు మన్నించాలి

ఎగువసీలేరు ప్రాజెక్టుపై పేచీ: మంత్రి శ్రీ అల్లూరి ఆశాభావం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

మదనపల్లి, మే 15: "ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాల నిబంధనలను పవిత్రతను ఖచ్చితంగా మన్నించి గౌరవించాలి," అని ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ అన్నారు.

అసలు ఒడంబడికనే త్రోసిరాజనదగిన ఏదర్యనూ ఒరిస్సాప్రభుత్వం తీసుకోలేదన్నది సుస్పష్టమే అనికూడా ఆయన అన్నారు.

సీలేరునదిపై గంటివాడవద్ద మళ్ళింపు ఆనకట్ట నిర్మాణాన్ని ఆనకట్ట ఎత్తు విషయంలో గల వివాదాన్ని ఉభయ ప్రభుత్వాలూ తేల్చుకునేవరకూ నిలిపిఉంచవలసిందన్న ఒరిస్సా ప్రభుత్వ అభ్యర్థనను గూర్చి ప్రశ్నించగా శ్రీ సత్యనారాయణరాజు పైవిధంగా అన్నారు.

ఈ విషయంలో ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రతించటానికిగాను తమ ప్రభుత్వం కొందరు అధికారులను పంపుతున్నదని మంత్రి అన్నారు.

ఇంతకుముందు ఉభయప్రభుత్వాలూ చేసుకున్న ఒడంబడిక ప్రాతిపదికగా జరిగే ఈ చర్చల ఫలప్రదం కాగలదనే ఆశాభావాన్ని మంత్రి వెల్లడించారు.

నదీమట్టం పైన 84 అడుగుల ఎత్తుగా నిర్ణయమైన ఆనకట్ట ఎత్తును తగ్గించటానికి ఆంధ్రప్రభుత్వం సమ్మతించగలదా అని ప్రశ్నించగా మంత్రి అంత ఎత్తుగల ఆనకట్టకు అవసరం ఉందనీ ఆ ఎత్తు లేనిది ఒడంబడికకు న్యాయం చేకూరదనీ అందువల్ల ఒడంబడికను అంటిపెట్టుకొని ఉండటంకన్నా గత్యంతరంలేదనీ అన్నారు.

'అధికారుల సమావేశ ఫలితాలు ఎలా ఉంటాయో వేచిచూద్దాం' అని మంత్రి అన్నారు. బలిమెలవద్దకానీ గంటివాడ వద్దకానీ బహుళార్థ సాధక ప్రాజెక్టును ఎక్కడ తక్కువఖర్చైతే అక్కడ కట్టాలని ఈ నిర్మాణవ్యయాన్ని ఉభయప్రభుత్వాలు పంచుకోవాలనీ గతంలో ఒడంబడిక జరిగిందనీ, ఒరిస్సా ప్రభుత్వం ప్రస్తుతం చెప్తున్న అభ్యంతరాలు ఆ ఒడంబడికను ఉల్లంఘించటమే కాగలదనీ మంత్రి అన్నారు. బలిమెల ఒరిస్సా రాష్ట్రాంతర్భాగం లోనూ గంటివాడ ఆంధ్ర పరివాహ్యదారా ఉన్నాయి.

శ్రీ సత్యనారాయణరాజు హన్స్‌లీ కొండలనుండి లేపుసాయంత్రం హైదరాబాద్ బయలుదేరుతున్నారు. రాష్ట్రంలోని నీటిఅవసరాలకు వినియోగపడగల కృష్ణాగోదావరీ నదులలోని అదనపు జలాలు అందనాకట్టటానికి నియమితమైన గుల్జారీసంఘం రాకసందర్భంగా హైదరాబాద్‌లో ఉండటానికి మంత్రి బయలుదేరుతున్నారని తెలుస్తున్నది.

శ్రీ పాయ్ వివరణ

హైదరాబాద్, మే 15: ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలమధ్య ముఖ్యవివాదం గంటివాడ మళ్ళింపు ఆనకట్ట ఎత్తునుగురించి, ఒరిస్సా ప్రభుత్వ పథకాన్ననుసరించి బలిమెలవద్ద అసలు ఆనకట్టను నిర్మిస్తే గంటివాడ మళ్లింపు ఆనకట్టకు దానిపై గల ప్రభావాన్ని గురించి అని ఆంధ్ర ప్రభుత్వి ప్రధాన కార్యదర్శి వేడిక్కడ వివరించారు.

ఈ విషయంలో ఇటుపై ఏ చర్యలు తీసుకోవాలనే విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదని శ్రీ పాయ్ అన్నారు.

ఒరిస్సా వైపున ఉన్న ఆంధ్ర ఇంజనీర్లు, కార్మికుల పని గత మూడు వారాలుగా నిలచిపోయిందనీ, వారిని అరెస్టు చేస్తామనీ, వారి యంత్రపాములగిని పరికరాలను స్వాధీనం చేసుకుంటామనీ ఒరిస్సా అధికారులు బెదిరించటంవల్లనే ఈ విధంగా జరిగిందనీ శ్రీ పాయ్ అన్నారు.

ప్రాజెక్టు పథకంలో ఇచ్చిన సమాచారం సరిపోదని తాము భావిస్తున్నందున విషయాలు వివరంగా తెలియచేయటానికి ఒక ఆంధ్ర ఉద్యోగుల బృందాన్ని పంపుమని ఒరిస్సాప్రభుత్వం ఏప్రిల్ 25 వ తేదీన ఒక టెలిగ్రాం పంపిందనీ, ఆ తరువాతి ఒరిస్సానుండి మరే విధమైన సమాచారమూ అందలేదనీ శ్రీ పాయ్ వివరించారు.

దక్షిణ వియత్నాంలో అత్యంత క్లిష్టస్థితి

అమెరికా సైనిక ప్రముఖుని అభిప్రాయం

వాషింగ్టన్, మే 16: దక్షిణవియత్‌నామ్‌లో పరిస్థితి ఇప్పుడు 'అత్యంత క్లిష్టంగా' వున్నదని అమెరికా సైన్యాధ్యక్షుల సంఘం అధిపతి జనరల్ లెమ్నిట్జర్ అన్నారు.

జనరల్ లెమ్నిట్జర్ ఆగ్నేయాసియాలో పర్యటించి వచ్చారు. ఆ ప్రాంతం అంతటినూ, విశేషించి దక్షిణ వీత్నాంలోనూ కమ్యూనిస్టు సంరంభం సమధికంగా వున్నదని ఆయనఅన్నారు.

50 మంది కమ్యూనిస్టులవధ:

దక్షిణవీత్నా సేనలు ఈమధ్యకమ్యూనిస్టు నిర్మూలనా కార్యక్రమాలలో 50 మందిని చంపివేశాయనీ, 14 మందిని బందీ చేశాయనీ సైగాన్‌లో ప్రకటించారు. ఈ పోరాటం ఎక్కడ జరిగిందీ తెలియలేదు. సేనలకు కొంచెం నష్టమే కలిగిందనీ, కమ్యూనిస్టుల తాలూకు ఆయుధాలూ, సామగ్రి చాలా పట్టుబడిందనీ తెలిసింది.

ఉత్తర వీత్నాం ఫిర్యాదు

లావోస్‌కూ తమ దేశానికీ గల సరిహద్దు ప్రాంతంలో అమెరికన్ విమానాలు, రెండు రోజుల్లో అయిదుసార్లు తమ ఆకాశంలోకి అతిక్రమించి వచ్చిన పని ఉత్తర వీత్నాం సైన్యం ఇవ్వాళ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి ఫిర్యాదు చేసింది.

నలుగురి జలసమాధి

తిరుచిరాపల్లి, మే 15: ఇక్కడికి 12 మైళ్లలోపున ఉన్న మూడుస్నాన ఘట్టాలలో నిన్న నలుగురు వ్యక్తులు మరణించారు.

ఇక్కడికి సమీపంలో ఉన్న కావేరీ ఆనకట్టవద్ద స్నానమాడబోయిన అబ్బుల్ హకీమ్ అనేకళాశాల విద్యార్థి నదీజలాలలో మరణించాడు.



ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు.

జయపూరు విక్రమదేవ్ కాలేజి ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ

పై కాలేజీలో ప్రవేశమునకు ప్రిన్సిపాల్‌చే సప్లయిచేయబడు నిర్ణీత దరఖాస్తు ఫారములలో 1961 జూన్ 15వ తేదీవరకు తీసికొనబడును. ఇతర రాష్ట్రములకు చెందిన విద్యార్థులకు 5 సంలల యింటిగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ యింజనీరింగ్, ఎం. ఎస్‌సి. కెమికల్ టెక్నాలజి కోర్సులో మొదటి సంవత్సరంప్రవేశమునకు, నాలుగు సంలల యింటిగ్రేటెడ్ బి.ఫార్మ్ మరియు ఎం.ఫార్మ్ కోర్సులలో మొదటి సంవత్సరము ప్రవేశమునకు కేటాయింపబడిన సీట్లు క్రింద వివరింపబడినవి :

(i) ఐదు సంవత్సర యింటిగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ యింజనీరింగ్ మరియు ఎం.ఎస్‌సి. కెమికల్ టెక్నాలజీ డిగ్రీ కోర్సులలో మొదటి సంవత్సర ప్రవేశమునకు (కెమికల్ యింజనీరింగ్ ప్రత్యేక సబ్జక్టుగా).

బీహార్	...	2 సీట్లు
ఒరిస్సా	...	2 ,,
మద్రాసు	...	1 ,,
ఇతర రాష్ట్రాలు	...	1 ,,

(ii) నాలుగు సంలల బి. ఫార్మ్ మరియు ఎం. ఫార్మ్ డిగ్రీ కోర్సులలో మొదటి సంవత్సరము ప్రవేశమునకు (ఆహారము, డ్రగ్గులు, నీరు, లేక ఫార్మ్యూటికల్స్ మరియు పైన 5 కెమికల్స్ తయారు ప్రత్యేక సబ్జక్టులుగా). దిగువ కనబరచిన రాష్ట్రాలన్నిటికి కలిసి ఆరు (6) సీట్లు కేటాయింపబడియున్నవి.

అస్సాం, పశ్చిమ బెంగాల్, జమ్ము & కాశ్మీరు, బీహార్, ఒరిస్సా, మైసూరు, యూనియన్ టెరిటరీలు

ప్రవేశమునకు కనీస విద్యా యోగ్యతలు :

(1) ఐదు సంలల బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సర కోర్సు:

ప్రీ యూనివర్శిటీ పరీక్షలో లేక అందుకు సమానముగా గుర్తింపబడిన ఒక పరీక్షలో, పార్టు III క్రింద మేథమేటిక్సు, ఫిజికల్ సైన్సుయందు I లేక II వ తరగతి లేక ప్రథమపరీక్షలో ఫిజికల్ సైన్సులందు కనీసము డిస్టింక్షన్ పొందిగాని, పరీక్ష అయి యుండవలెను. కోర్సు కాలపరిమితి ఐదు సంవత్సరములు.

(2) ఎం. ఎస్‌సి. కెమికల్ టెక్నాలజి (కెమికల్ ఇంజనీరింగ్ ప్రత్యేక సబ్జక్టుగా) :

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎస్‌సి. (ఆనర్సు) టెక్నాలజి గ్రాడ్యుయేట్లు. కోర్సు కాలపరిమితి ఒక సంవత్సరము.

కూలా : 1962—63 అకాడమిక్ సంవత్సరమునుండి ఎం.ఎస్‌సి. (కెమికల్ టెక్నాలజి) తీసివేయడంవల్ల, బి.ఎస్‌సి (ఆనర్సు) డిగ్రీ కెమికల్ టెక్నాలజి అభ్యర్థులు, ఎం. ఎస్‌సి., కెమికల్ టెక్నాలజి డిగ్రీ కోర్సు యీ సంవత్సరంయాత్రం చదువుకొనుటకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనవచ్చును.

(3) 4సంవత్సరములయింటిగ్రేటెడ్ బి. ఫార్మ్ మొదట సంవత్సరం కోర్సు:

ప్రీ యూనివర్శిటీ పరీక్షలో-లేక దీనికి సమానమైనదిగాగు గ్రింపబడిన పరీక్షలో, ఫిజికల్ సైన్సు ఒక అప్షనలుగాను, కెమిస్ట్రీ లేక బయోలాజికల్ సైన్సులు మరొక అప్షనలుగాను, తీసికొనియుండి I వ లేక II వ తరగతిలో ఉత్తీర్ణత పొందిగాని, లేక ప్రథమ పరీక్షలో ఫిజికల్ సైన్సునందు కనీసము డిస్టింక్షన్ పొందిగాని-పరీక్ష అయి యుండవలెను.

(4) ఎం. ఫార్మ్: (ఆహారములు డ్రగ్గులు, నీరు లేక ఫార్మ్యూటికల్స్ పైన్ కెమికల్సు తయారు ప్రత్యేక సబ్జక్టులుగా పుండవలెను.)

ఈ యూనివర్శిటీ బి. ఫార్మ్ లేక ఇందుకు సమానంగా గుర్తింపబడిన యితర యూనివర్శిటీల పరీక్షలలో I లేక II వ తరగతిలో ఉత్తీర్ణత.

ఏ రాష్ట్రమునుండిగాని తగినంత మంది అర్హతగల విద్యార్థులు రానంతట మిగతా సీట్లు యితర ప్రాంతములవారికి కేటాయింపబడును.

ఫారమ్‌లు కావలసినవారు, ప్రవేశ దరఖాస్తులకు, ప్రిన్సిపాల్, ఆంధ్రా యూనివర్శిటీ కాలేజస్, వాల్తేరు వారికి వ్రాస్తూ, అందువెంట

(i) స్వంత అడ్రసువ్రాసిన 10'' × 4'' కవరు.

(ii) దరఖాస్తుఫారము, ప్రాస్పెక్టసు ఖరీదుకింద ప్రిన్సిపాల్, ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీలవారి పేర ఒకరూపాయ విలువగల పోస్టలు ఆర్డర్ పంపవలెను.

పై తెలిపిన రెంటిని జతపరచని దరఖాస్తులు గమనించబడవు.

దరఖాస్తుఫారముల కొరకు వ్రాయు ఉత్తరాలు 15-5-61 తర్వాత తీసుకొనబడును.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర యూనివర్శిటీ కాలేజెస్, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ

ప్రకటన

ఈ క్రింద పేర్కొన్న పనులలో యోగ్యతా పత్రాలు ఇవ్వడం కొరకై కాకినాడలోని ఆంధ్ర పాలీటెక్నిక్‌లో 1961 జూన్ 24 వ తేదీనుంచి పరీక్షలు జరుపబడతాయి :-

1. ఆటో సర్వీసింగ్
2. ఆర్క్. గ్యాస్ వెల్డింగ్
3. డ్రమ్‌మరు, క్యాబినెట్ తయారీ
4. ఎలక్ట్రిక్ వైరింగ్
5. జనరల్ మెకానిక్స్
6. చేనేత

ఎలక్ట్రిక్ వైరింగ్ తప్ప ఇతర పనులలో ఆరు సంవత్సరాలపాటు అనుభవం పొందిన ప్రయివేటుఅభ్యర్థులుకూడా ఆయా పరీక్షలకు కూర్చొనవచ్చును. ఎలక్ట్రిక్ వైరింగ్ పరీక్షకు కూర్చొనదలిచిన అభ్యర్థి మాత్రం ఆ పనిలో రెండు సంవత్సరాలు అనుభవం గడించివుండి వేచాలు.

నిర్ణీత దరఖాస్తు ఫారములను కాకినాడలోని ఆంధ్ర పాలీటెక్నిక్ ప్రిన్సిపాల్ వద్దనుంచి స్వంత చిరునామా వ్రాసిన కవరుపై 15 న.పైసల తపాలా బిళ్ళలు అంటించిపంపుతూ లిఖితపూర్వకంగా కోరి తెప్పించుకోవచ్చు.

నిర్ణీతఫారములలోదరఖాస్తులు వ్రాసి పై పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌కు 1961 మే31వ తేదీవరకు దాఖలుచేయవలెను. ఆ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలింపబడవు. సక్రమంగా పూరించబడని దరఖాస్తులు త్రోసిపుచ్చబడతాయి. ఒక పర్యాయం పరీక్ష ఫీజు చెల్లించిన తర్వాత ఆ మొత్తాన్ని వాపసుచేయడం గానీ లేదా మరుసటి పరీక్షకై సర్దుబాటుచేయడంగాని ఎట్టి పరిస్థితుల్లోగూడా జరుగదు.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర పాలీటెక్నిక్, కాకినాడ.

ప్రకటన

నెల్లూరుజిల్లా గూడూరులో రిజిస్టర్డ్ స్థానికసంస్థగా నియమించబడుటకుగాను ఆర్థిక పరిపుష్టిగల వ్యాపారస్థులుకంటే, సంస్థలనుంచి ప్రత్యేకించి ఇనుము, ఉక్కు వర్తకంలో కొంత అనుభవం వుండి, కర్ర 2 లక్షల మేరకు సాల్వెన్సీ వున్నవారినుంచి దరఖాస్తులు కావలెను.

2. ఈ నియామకానికై పెట్టుకొనవలసిన దరఖాస్తు ఫారములను హైదరాబాదు అబిడ్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కంట్రోలు కరువుల డైరెక్టరు కార్యాలయంనుంచిగానీ లేదా నెల్లూరులోని పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయంనుంచిగాని ఫారం ఒకటికి రూ. 2 చెల్లించి పొందవచ్చును. దరఖాస్తుతో జతపరచవలసిన సర్టిఫికెట్లు పూర్తి వివరాలు ఈ ఫారములలో ఇవ్వబడినాయి.

3. సక్రమంగా పూరించబడని దరఖాస్తులూ, అవసరమైన సర్టిఫికెట్లను జతపరచని దరఖాస్తులు త్రోసిపుచ్చబడుతాయి.

4. దరఖాస్తులను స్థానిక జిల్లా కలెక్టరుకు 1961 జూన్ 15వ తేదీన గానీ తత్పూర్వంగానీ అందునట్లు పంపించాలి. దరఖాస్తుపెట్టిన సంగతిని ఈ కార్యాలయానికి కూడా తెలియజేయవలెను. (స్థానిక కలెక్టరుకు అంటే గుంటూరుజిల్లా వాస్తవ్యుడైన దరఖాస్తుదారుడు గుంటూరు కలెక్టరు ద్వారా, నెల్లూరుజిల్లా వాసి అయిన దరఖాస్తుదారుడు నెల్లూరుజిల్లా కలెక్టరుద్వారా, యీ ప్రకారం ఏ జిల్లావారు ఆ జిల్లా కలెక్టరు ద్వారా తమ దరఖాస్తులు పంపించవలెను.)

(సం) టి. ఎల్. శంకర్,
కంట్రోలు సరుకుల డైరెక్టరు.

టెండరు నోటీసు
నెంబరు 1/61-62
పంచాయితీ సమితి, కొమరోలు
కర్నూలు జిల్లా.

(1) ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలు చేసిన టెండర్లు కొమరోలు పంచాయితి సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే, పంచాయితి సమితికార్యాలయమునందు 31-5-61 వ తేదీన సా॥ 4 గం॥లవరకు తీసికొనబడును.

పని పేరు : కొమరోలుగ్రామములో పంచాయితి సమితి కార్యాలయము భవన నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం: రు. 53,000.
ధరావత్తు సొమ్ము : రు. 2,650.
టెండరు షెడ్యూలు ఖరీదు : రు. 10-20.
పని పూర్తి చేయవలసిన కాలము : 9 మాసములు.
కాంట్రాక్టు ఫారము : కె2.

(2) టెండర్లు కొమరోలు పంచాయితీ ఆఫీసునందు వి. డి. ఒ. గారిచే 31-5-61 వ తేదీన సా॥ 4 గంటల 30 నిమిషములకు తెరువబడును.

(3) టెండర్లు P. W. డిపార్టుమెంటులో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్ల నుండి మాత్రమే తీసికొనబడును.

(4) టెండరు ఫారములకు దరఖాస్తులు 28-5-61 వ తేదీ లోపుగా పంపవలెను.

(5) టెండరుఫారములు 30-5-61 వ తేదీ తర్వాత యివ్వబడవు.

(సం) సి. ఈశ్వర రెడ్డి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
కొమరోలు.

అమలాపురం నజ్రానేటు జడ్జికోర్టులో
O. P. 16/61

పిటిషనరు : కొల్లికూరి వెంకటరత్నం.
రెస్పాండెంటు : కొల్లికూరి మహాలక్ష్మమ్మ

పై నెంబరు పిటిషను ది 17-6-61 తేదీకి వాయిదా అయివున్నది. ఆ తేదీ ఉదయం 11 ఘంటల్కు, రెస్పాండెంటు అమలాపురం సబార్డినేటు జడ్జికోర్టు యెదుట హాజరయి తను సమాధానము చెప్పకోనియడల ఎక్సుపార్టీని తీర్మానించబడును.

(సం)జయంతి సత్యనారాయణమూర్తి,
పిటిషనరు తరపు అడ్వొకేటు.
అమలాపురం, 21-4-61.

ప్రకటన

ఫోర్డుసన్ మేజరు 40 హార్సు పవరు గల డీజిలు ఆయిలుతో నడుపబడే ట్రాక్టరు సరియైన కండిషనులో వుంది. తిరుగుతూ వున్నది. అమ్మకమునకు వున్నది. దీనికి కండిషన్‌లో కమానుకట్టలుగల కొత్త టైర్లు 34-7 వున్నవి. యినుపచక్రములు. కట్టిపేటరు ప్లో (3 పాయింట్లు) కండిషనుగల ట్రక్కుతోపాటు అమ్మకమునకు సిద్ధముగా వున్నది.

మాచెర్ల హనుమంతరావు, మెకానిక్
విఘ్నేశ్వర లారీ షెడ్డు, ఏలూరు.

టెండరు నోటీసు

తిరుపతి మునిసిపాలిటికి దిగువ కనబరచిన సైజులలో R. C. కుప్పతొట్లు, సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు తిరుపతి మునిసిపాలిటి కమీషనరుచే 25-5-61 తేదీన, లేక అంతకుపూర్వం తీసుకొనబడును.

	కావలసిన సంఖ్య
24'' వ్యాసము × 2'-7''	100
36'' వ్యాసము × 2'-7''	100

మునిసిపల్ ట్రెజరీలో రు. 2/- చెల్లించి, తిరుపతి మునిసిపల్ ఆఫీసు నుండి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. టెండరుతోపాటు టెండరు డిపాజిట్టుక్రింద రు.500చెల్లించవలెను.

కమిషనర్,
మునిసిపల్ ఆఫీస్, తిరుపతి. 9-9-61

పోలియోవ్యాధికి ఆమోఘచికిత్స

శిశువక్షపాతము, నమ్చువాతము, పార్శ్వపాతము (అర్ధ)లకు ఉత్తమ చికిత్స

ఆధునిక-నవీన-నైజ్ఞానిక పరిశోధన శాస్త్రస్థిరత్వా, ఆయుర్వేదకేసరి, భిషగ్రత్న డా॥ ఆర్. ఓ. రెడ్డి, L. M. & S. A., వైద్యరత్న, డా॥ జి. యల్. రాజు, మొదలగు వైద్య నిపుణులచే ప్రొద్దుటూరు, నెల్లూరు కేంద్రములందు, శారీర-మానసిక రీతిని పరీక్షించి చికిత్స చేయబడును.

పూర్తి వివరములకు :
శ్రీ శ్రీనివాసా మెడికల్ హాల్,
(మేనేజర్, టి. ఓబుల్ రెడ్డి)
5/364-A, శ్రీరాములపేట,
ప్రొద్దుటూరు. (కడపజిల్లా) A. P.
హోటల్ గోకుల్ బృందావనం-నెల్లూరు

స్త్రీలకుహాండిక్రాఫ్టులో శిక్షణ
దక్షిణ ప్రాంతము

ఆల్ యిండియా హాండిక్రాఫ్ట్స్ బోర్డు
ది రీజినల్ హాండి క్రాఫ్ట్స్ ట్రైనింగ్
ఇన్ స్టిట్యూట్ ఫర్ విమెన్
బర్కత్ పుర, హైదరాబాద్ (ఎ. పి.)
(ఆంధ్ర మహిళాసభ)

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ, పాండిచేరి రాష్ట్రాలలోని స్త్రీ అభ్యర్థులవద్ద నుండి కొర్డు బోర్డు పని, పుస్తకముల బైండింగ్, నేము మరియు పెయింటు పనులు, తోలుపనులు (ఫాన్సి)బొమ్మల తయారు (సాఫ్టు మరియు కొయ్యబ్రిడ్జి యింగ్ & ప్రింటింగ్ లలోజూన్1961 నుండి ఒక సంవత్సర కాలం హైదరాబాద్‌లో క్రాఫ్టుటీచర్సు ట్రైనింగ్ కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులుతీసుకొనబడును. దక్షిణ ప్రాంతపు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డులు, కమ్యూనిటి డెవలప్‌మెంటు సెంటర్లు, వాలంటరి విమెన్స్ఆర్గనిజేషన్సు నుండి వారికి అల్ యిండియా హాండిక్రాఫ్ట్సు బోర్డు నిర్ణయించిన కోటా ఆలాట్‌మెంటు ప్రకారం అభ్యర్థులను పంపవలెను. విజయవంతముగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగములు గ్యారంటి యివ్వవలెను.

అభ్యర్థులు క్రింద కనబరచిన అర్హతలు కలిగియుండవలెను.

(1) వయస్సు. 18 నుండి35సం॥లు
(2) S.S.L.C లేక అందుకుసమానమైన విద్యార్హత.
(3) దేహదారుఢ్యము: (మెడికల్ సర్టిఫికేటు జతపర్చవలెను.)
(4) డ్రాయింగులో పరిజ్ఞానముకలిగి యుండవలెను.

బోధనా భాష : ఇంగ్లీషు/హిందీ.

అభ్యర్థులకు రు. 55/-స్టయిఫండు ఇవ్వబడును. హాస్టల్ వసతులుఏర్పాటు చేయబడును. అందుకు అభ్యర్థులు ఫీజు చెల్లించవలెను. ట్యూషనుకు ఫీజులేదు.

నిర్ణీత దరఖాస్తుఫారము, ఇతర వివరములు యీ ఆఫీసు నుండి పొందవచ్చును. వీటికొరకు స్వంత అడ్రసుగల కవరుతో 50 న.పై. పోస్టేజిపంపవలెను

దరఖాస్తులు జాయింట్ సెక్రటరీ, ఆంధ్ర మహిళా సభ, బర్కత్ పుర, హైదరాబాద్ వారికి, 30-5-61 తేదీన లేక అంతకు పూర్వము చేరునట్లు పంపవలెను.

సెలెక్షన్స్ అయిన వెంటనే సెలెక్టు అయిన అభ్యర్థులు ఇన్‌స్టిట్యూట్‌లో చేరవలెను.

క్రీడారంగం

14 గోల్స్ తేడాతో హైద్రాబాద్ స్పోర్టింగ్ జట్టు విజయం

శివకుమార్‌లాల్ సోకర్ పోటీ ఫలితం

హైదరాబాద్, మే 15: నేటిసాయంకాల మిక్కడ ఫతేమైదానంలో అఖిలభారత శివకుమార్‌లాల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో హైదరాబాద్ స్పోర్టింగ్ జట్టు ఇస్లామియా పూర్వ విద్యార్థి సంఘం టీమును 14—0 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సులో అడుగుపెట్టింది.

హైదరాబాద్ స్పోర్టింగ్ సెంటర్ ఫార్వర్డ్ శ్రీ అక్బరుద్దీన్ వరుసగా నాలుగు గోలులు సాధించారు. ఇన్‌సైడ్ రైట్ జహీరుద్దీన్ (సీనియర్) ఆట మొత్తంమీద నాలుగు గోలులు కొట్టారు.

ఔట్ సైడ్ రైట్ కయూం ఆలీ మూడుగోలులతో, రైట్ హాఫ్ బ్యాక్ జహీరుద్దీన్ (జూనియర్), ఇన్‌సైడ్ లెఫ్ట్ బసత్ పాషా, ఔట్ సైడ్ లెఫ్ట్ అజాదుల్లా తలా ఒక గోలు సాధించారు.

హెడ్ క్వార్టర్స్ పోలీసు జట్టు నేషనల్ స్పోర్టింగ్‌కు జరిగినమ్యాచిలో మొదటి జట్టు గెలుపొందినట్లు నిర్ణయించబడింది. విరామం తర్వాతి స్పోర్టింగ్ జట్టు ఆటకు తిరిగిరాలేదు. అప్పటికి పోలీసు ఆటగాళ్లు మూడు గోలులో చేసి వున్నారు.

మద్రాసు వార్తలు

డి. యం. కె. లో మేయర్ పునఃప్రవేశం

మద్రాసు, మే 14 : ఇటీవల రాజీనామా ఇచ్చిన మద్రాసుమేయరు శ్రీ వి. మునిస్వామి మురల ద్రవిడ మున్నేట్ర కజగంలో చేరారు. విజయోత్సవ బయలుదేరి వెళ్లేముందు తేనాంపేట నురికివాడల్లో నివసించేవారి సమావేశములో మేయరు ఈ విషయాన్ని వెల్లడించారు. రాజీనామా ఇచ్చిన మిగతా వారివిషయం తాము విదేశపర్యటన నుండి తిరిగివచ్చిన తరువాత తెలుస్తుందన్నారు.

దేవాలయం చెరువులో బాలుని శవం

మదరాసు, మే 14 : నగర అగ్నిమాపక దళమునకు చెందిన రక్షణబృందము నేటి సాయంత్రం మైలాపూర్‌లోని మాధవపెరుమాల్ దేవాలయం చెరువులోంచి 9 ఏళ్ళ బాలుని శవాన్ని వైకిత్తారు. ఈ రక్షకబృందము వెళ్లి పరిశీలించగా శవము చెరువులో తేలుతూవుంది. అందువలన మధ్యాహ్నం ఎప్పుడో బాలుడు చెరువులో పడివుండ వచ్చును కుంటున్నారు. శవాన్ని దర్యాప్తునిమిత్తము పోలీసులకు అప్పగించారు

ఫిలిప్సు ఇండియా లిమిటెడ్

మద్రాసు, మే 15 : ఫిలిప్సు ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు మే10వ తేదీన కలకత్తాలో సమావేశమై 1960 డిసెంబరు 31 తో అంతమైన సంవత్సరానికి పన్నులకు లోబడి వాటాదార్లకు 12% డివిడెండును ప్రకటించాలని సిఫార్సు చేశారు. వాటాదార్ల సమావేశము 1961 జూన్ 26 వ జరుగుతుంది.

రాజాజీ రామాయణం మహాభారతం

మద్రాసు, మే 15 : మొన్న సాయంత్రము ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ రాజాజీకి సమర్పించిన రాజాజీ రామాయణమును శ్రీ కె. శ్రీనివాసాచారి మహాభారతమును శ్రీ వాస్తవ తమిళమునుండి తెలుగులోకి తర్జుమా చేశారు. వ్యాస ప్రచురణల తరఫున శ్రీ వి. కౌశిదాసు గారు ప్రచురించిన ఈ గ్రంథాలను ఈ నెలాఖరు వారంలో హైదరాబాదులో కూడా విడుదల చేస్తారు.

అమ్మకము

డక్కన్ షుగర్ అండు అజీకారి కంపెని లిమిటెడ్, సామర్లకోట, తూర్పుగోదావరిజిల్లా (ఆంధ్ర) యందు 24' పొడుగు 6½' వ్యాసము, 677 ఘ॥ అ॥ హీటింగ్ సర్ఫేసుగల ఒక పాత లంకాషైర్ బాయిలర్ ఉన్నది. ఉన్నచోటునే కొనుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నది. బాయిలరు పూర్తి వివరములు, షరతులు, నిబంధనలు మొదలగు వాటికి మేనేజింగ్ ఏజెంటు; మెసర్సు ప్యారీ & కంపెనీ లిమిటెడ్., జేర్ హౌస్, ప్యారిస్ కార్నర్, మద్రాసు-1, వారికి వ్రాయండి. తనిఖీ చూచుకొనుటకు ఏర్పాటు చేయబడును. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది : 15-6-61.

టెండరు నోటీసు
జొహరాపురము పంచాయతి

కర్నూలుజిల్లా, ఆలూరు తాలూకా జొహరాపురము పంచాయితిలో యీ క్రింది పనిచేయుటకుగాను నిల్లు టెండర్లు 20-5-61వ తేదీ శనివారము సాయంత్రము 4 గంటలవరకు జొహరాపురము పంచాయితి ఆఫీసులో పంచాయితి అధ్యక్షునిచే తీసుకొనబడును. రాబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును. పూర్తి వివరములు షరతులు పంచాయితి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పని వివరము : పక్కరేణిలో ఎస్టిమేటులో చూపినమేరకు నిల్లుపేయుట 8ఫీరిచేయుట.

ఎస్టిమేటు మొత్తము రూ. 1700/-
చెల్లించవలసిన ధరావత్తు రూ. 85/-

డి. హనుమా రెడ్డి,
పంచాయితి అధ్యక్షుడు.

భూమిశిస్తు
పంచాయతీలకు వాటా ఇవ్వాలని తీర్మానం

శైపూర్, మే 14: "పంచాయతీలను ఆర్థికంగా స్వయం సమృద్ధివంతమైనవిగా చేయడానికి, భూమిశిస్తులో వాటాను పూర్తిగా ఉపయోగించుకునే అధికారాన్ని వాటికివ్వాలి" అని కోరుతూ అఖిలభారతీయ పంచాయతీ పరిషత్తు మహాసభ నేడు తీర్మానించింది.

రెండురోజుల మహాసభ నేడిక్కడ ముగిసింది.

"రాష్ట్రాల శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు - జిల్లాపరిషద్, పంచాయతీ సమితుల సహ సభ్యులు (అసోసియేట్ సభ్యులు)గా మాత్రమే వుండాలి. ఈ సంస్థలలో ఏ పదవినైనా అంగీకరించేందుకు వాళ్లను అనుమతించరాదు. వాళ్లకు వోటింగ్ హక్కు వుండరాదు." అని కూడా మహాసభ తీర్మానించింది.

అఖిలభారతీయ పంచాయతీ పరిషత్ నియమావళిలో, (కాన్స్‌టిట్యూషన్). మారిన పరిస్థితులదృష్ట్యా, అవసరమైన మార్పులు సూచించుటకు శ్రీ బల్వంతరాయ్ మెహతా అధ్యక్షుతన పరిషద్ ఒక సంఘాన్ని నియమించింది.

శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, కుంభారామ్ ఆర్యా, కె. రాజారామ్, యస్. కె. దాస్, యం. సింగ్, రాజేశ్వర పటేల్, లాల్ సింగ్ త్యాగి, ఇందర్ సింగ్ గార్లు సంఘ సభ్యులు.

పంచాయత్ రాజ్‌కు సంబంధించిన శిక్షణ, పరిశోధన పథకాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అమలు జరపాలని నిర్ణయిస్తూ మరొక తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

సమావేశం ముగింపు సందర్భంగా మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇలా అన్నారు:

పంచాయతీలకు ఎన్నికలు అందరి సమ్మతితో జరగాలి. గ్రామీణులు వారి ప్రాంతాలలో దారిద్ర్యాన్ని పూర్తిగా రూపు మాపాలి. ఎవరిని కూడా మరొకరి స్వార్థప్రయోజనాలకు ఉపయోగించుకో కుండా చూడాలి.

వచ్చే సమావేశంలో సర్వసభ్య సమావేశం తుదినిర్ణయము చేస్తుంది. సమావేశాన్ని జరిపేందుకు గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లు ఆహ్వానించాయి."

"పంచాయత్ పరిషద్ —గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషద్‌లకు పూర్తి ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర, జాతీయ సంస్థగా వుండాలి. ప్రజా, స్వామ్య పద్ధతులను ప్రజలకు పరిషద్ తెలియజేయాలి" అని కేంద్ర సమాజ వికాస, సహకార శాఖల మంత్రి శ్రీ జే నేడు పరిషద్ బహిరంగ సమావేశంలో పుష్పగుచ్ఛాన్ని అన్నారు.

జెనీవా, మే 14 : లావోస్ మహాసభలో పాల్గొనేందుకై వచ్చిన కమ్యూనిస్ట్ చైనా ప్రతినిధివర్గానికి చెందిన శ్రీ పూలెంగ్ షి విలేఖరులతో మాట్లాడుతూ జెనీవా మహాసభలో లావోస్ ప్రతినిధిగా పాల్గొనే అర్హత డాన్‌ఓమ్ (మితవాద) ప్రభుత్వానికి లేదని అన్నారు.

హైదరాబాద్ స్త్రీల ఓటమి
జాతీయహాకీ పోటీలో

భోపాల్, మే 14: అయిష్‌బాగ్ స్టేడియమ్‌లో 16 వ స్త్రీల జాతీయహాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్, మహారాష్ట్రలకు (జబల్‌పూర్) తిరిగి పోటీ జరుగగా మహారాష్ట్ర ఒక్క ఒకగోలుతో (1-0) గెలుపొందింది. ఒలింపిక్స్‌లో విరామం కాగానే సాధించబడింది.

నేడే జరిగిన మరొక మ్యాచీలో ఉత్తరప్రదేశ్ భోపాల్ పై 4-0 గోలులతో గెలుపొందింది.

ముక్రంజా హాకీ టోర్నమెంటు

హైదరాబాద్, మే 14 : జంఖానా గ్రౌండ్సులో జరుగుతున్న ప్రిన్స్ ముక్రాంజాముబారక్ హాకీ టోర్నమెంటులో నేడు రోవర్స్‌జట్టు సెంట్రల్ పోలీసు లైన్సును 2-1 గోలులతో ఓడించి సెమిఫైనలు ప్రవేశించింది.

బసవన్నపాలెం ఆటలపోటీలు
బాడ్మింటన్, వాలీబాల్, చెడుగుడు మ్యాచీలు

ఒంగోలు, మే 14 : బసవన్నపాలెం గ్రామ యువజనసమితివారు మే 26, 27, 28 తేదీలలో ఇవ్వబట బాడ్మింటన్ (ఐదుగురు, ఇద్దరు) వాలీబాల్ (ఆరుగురు, ఇద్దరు), చెడుగుడు (ఆరుగురు) ఆటలలో రాష్ట్రస్థాయిలో పోటీలు జరుపనున్నారు.

ఇతరవివరాలు సంఘ ముఖ్య కార్యకర్తవద్ద లభించగలవు.

కృష్ణన్‌కు రెండు విజయాలు
జర్మనీ టెన్నిస్‌పోటీలలో

లీన్‌బాడన్(పశ్చిమజర్మనీ), మే14: భారతటెన్నిస్ ఛాంపియన్ శ్రీ రామనాథన్ కృష్ణన్ ఇక్కడి అంతర్జాతీయ లాన్‌టెన్నిస్ టోర్నమెంటులో సింగిల్స్, డబుల్స్ పోటీలు రెండింటిలోను గెలుపొందారు.

సింగిల్సు ఫైనలులో శ్రీ కృష్ణన్ జర్మనుఛాంపియన్ శ్రీ వోల్లాంగ్ స్టాహ్‌ను ఓడించారు.

డబుల్స్ ఫైనలులో కృష్ణన్ (భారత్), విల్సన్‌ను (బ్రిటన్) వోల్లాంగ్ స్టాహ్ (పశ్చిమజర్మనీ), మార్టిన్‌ముల్లిగాన్‌లపై (ఆస్ట్రేలియా) 6-2, 6-2, 6-3 గేములతో విజయమొందారు.

బ్రిటిష్ స్థానిక సంస్థల ఎన్నికలు

లండన్, మే 14: ఇంగ్లండ్, వెల్స్ స్థానిక సంస్థల ఎన్నికలు నిన్న పూర్తి అయినవి. మితవాదపక్షం పై పే వోటర్ల మొగ్గు ఎక్కువగా కన్పించింది. లేబర్ పార్టీకి ఓటమి హెచ్చినది.

మొత్తం 533 నియోజక వర్గాలలో 14 సోషలిస్టుల అధీనంలోనుంచి సోషలిస్టు వ్యతిరేకుల అధీనంలోకి వెళ్ళినవి. సోషలిస్టు వ్యతిరేకుల ప్రాబల్యంలో వున్న మూడు నియోజకవర్గాలు సోషలిస్టుల పరమైనవి.

లేబర్ పార్టీ తినకు ప్రాబల్యంగల 181 స్థానాలలో ఓడిపోయింది లిబరల్స్‌కు అదనంగా 90 స్థానాలు లభించినవి.

మద్యనిషేధం అమలులో ఎదుర్కొంటున్న చిక్కులు
తూర్పుగోదావరి పరిషత్తులో జిల్లా అధికారి వివరణ

కాకినాడ, మే 13: తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు సాధారణ సమావేశం, పరిషత్తు వైర్మన్, శ్రీ తోట రామస్వామి అధ్యక్షతలెను జరిగింది. పరిషత్ సమావేశాలు మూడింటికి వరుసగా హాజరుకాలేనందున, శ్రీయుతులు ఎన్. రామభద్రరాజు, కె. రామచంద్రరాజు, యం. పల్లంరాజుగార్లు పరిషత్సభ్యత్వం రద్దు అవటం కారణంగా, స్థాయీసంఘ సభ్యత్వం కూడా రద్దయింది. శ్రీ ఎస్. బి. పి. సత్యనారాయణరావు, తమ ఆయిదవ స్థాయీసంఘ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. శ్రీ రావు అచ్చయ్యరావు మరణించిన కారణంగా, ఒంటవ స్థాయీసంఘ సభ్యత్వంలో ఖాళీఏర్పడింది. పై కారణాలుగా, ఆయా స్థాయీసంఘాలలో ఏర్పడిన ఖాళీలకు, నేటి సమావేశంలో, శ్రీయుతులు డి. వి. వి. యల్. నరసింహరాజు, పంతం రాజారావు, పి. వెంకట నరసింహారావు, వి. వి. యల్. లక్ష్మీపతిరావు, తుమ్మల శ్రీరాములుగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వివిధ రాష్ట్రాలలో, ఉచితంగా, దంతరోగాలకు, చికిత్స చేస్తూ పర్యటిస్తున్న, డాక్టరు అచ్చమ్మజార్జిని, (కేరళ) పరిషత్సభ్యులు, చైర్మన్ రామస్వామి పరిచయం చేసారు. జిల్లా హెల్త్ఆఫీసరు శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీమతి అచ్చమ్మజార్జి ఉచిత వైద్య కార్యక్రమాల లాభాన్ని పొందవలసిందిగా, సమితుల అధ్యక్షులకు విజ్ఞప్తి చేసారు.

జిల్లాలో మద్యపాన నిషేధం ఏవిధంగా అమలు జరుగుతున్నదీ, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు సమావేశంలో సమీక్షిస్తూ, యీ కార్యక్రమాన్ని, సరిగ్గా అమలు జరుపుటకు, తగ

కార్మిక సంఘాలకు సౌకర్యాలు

భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 14: పరిశ్రమలందు జరిగిన కార్మిక సంఘాలు తమ కార్యకలాపాలను సక్రమముగా నిర్వహించుకొనుటకు వీలుగా కొన్ని సౌకర్యాలు కల్పించాలని భారత ప్రభుత్వము నిశ్చయించినది.

ఈ సందర్భమున కేంద్ర కార్మిక శాఖ జారీచేసిన పరిపత్రముద్వారా సాధారణముగా కార్యాలయాలు, కర్మాగారాలలో భద్రతా ప్రాంతమునకు వెలుపల సమావేశము అవుటకు కార్మిక సంఘాలకు అనుమతి ఇవ్వవచ్చునని సూచించారు. సమావేశాలను ఆవరణలో జరుపుకొనుటకు శాఖాధిపతి అనుమతి ఇవ్వవచ్చుని కూడా అందులో వుంది.

వివాదాలకు దారితీయని ప్రకటనలను కార్యాలయం ఆవరణలో ప్రదర్శించుకొనుటకు కూడా కార్మిక సంఘాలకు అనుమతి ఇవ్వాలని నిశ్చయించారు. కొన్ని శాఖలవారు ఇదివరకే ఈ సౌకర్యాన్ని కలుగచేసి వున్నారు.

కార్మిక సంఘాల కార్యనిర్వాహక వర్గ సమావేశాలకు, మహాసభలకు బోజరయ్యేందుకు వీలుగా కార్మిక సంఘాల కార్యనిర్వాహకులకు సంవత్సరానికి పదిరోజులకు మించకుండా ప్రత్యేక కాజువల్ లీవులు ఇవ్వాలని కూడా ప్రభుత్వము నిశ్చయించింది.

అమెరికా రష్యా సాన్నిహిత్యం

నెహ్రూ భావం

పూనా, మే 14: అమెరికా రష్యా వంటి దేశాలకు ఆదర్శాలలో ఎంతటి విభిన్నత్వముండున్నా చివరకు ఆ దేశాలు పన్నిహితం కాకతప్పదు. అందుకు కారణం ఉత్పత్తిశాల సామాజిక వ్యవస్థలు ఒకేరీతి సమానవిషయంపై-అంటే యంత్రంపై-ఆధారపడి ఉండటమే అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

'ప్రస్తుతం ప్రపంచరంగంనుండి ప్రచ్ఛన్న యుద్ధికులను తొలగిస్తే ఫలితం ఆ విధంగానే ఉంటుంది. ఈ రెండు దేశాలనూ పరిశీలిస్తున్న ప్రధాన విషయం ఆదర్శంకాదు-ఆదర్శంకూడ ముఖ్యమైనదే అనుకోండి. కాని ప్రధాన విషయమాత్రం సాంకేతిక శాస్త్రీయరంగాల పురోగతితో కనుగొన్నయంత్రాలు'

'ప్రపంచంలో కమ్యూనిస్టు ఫిజిక్స్ అనిగానీ, కాపిటలిస్టు కెమిస్ట్రీ అనిగానీ వేరేలేవు. ప్రస్తుత ప్రపంచం యంత్ర ప్రధానమైనది' అని శ్రీ నెహ్రూ నేడు విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవ సభలో అన్నారు.



తాడేపల్లిగూడెంతాలూకా కొమ్మర గ్రామంలో ప్రాథమికపాఠశాలభవనానికి ఈమధ్య ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఇందు శ్రీయుతులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కుమారి మోతే వేదకుమారి (యం. పి.), జాయంటుకలెక్టరు శ్రీ ఇ. జగన్నాథాచారి, అల్లూరి బాపినీడు (జిల్లాపరిషత్ అధ్యక్షులు), చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు (యం. యల్. ఎ) నిడుమర్తి విశ్వేశ్వరరావు (గ్రామకరణం) ప్రభృతులు గలరు.

విజయవాడ మండలంలో రైల్వేవాగన్‌ల సప్లయి

రోజూ 100-కు మించే వీలు లేదని రైల్వే అధికారి స్పష్టీకరణ

భీమవరం, మే 12: విజయవాడ రైల్వే డివిజన్‌లో తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకుగాను, ప్రతిరోజు 50 బ్రాడ్ గేజ్ వ్యాగనులు, 50 మీటర్ గేజ్ వ్యాగనులు ప్రస్తుతం సప్లయి చేస్తున్నారు. ఈ మార్గంలో రైళు నడిపించడంలో వున్న చిక్కుల దృష్ట్యా, రోజువారీ ఇంతకు మించిన సంఖ్యలో వ్యాగనుల రవాణా అసాధ్యమని దక్షిణరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపర్నింటెండెంటు శ్రీ పి. కె. మాధవమీనన్ పశ్చిమగోదావరి రైతుమిల్లర్ల సంఘం ప్రతినిధివర్గానికి స్పష్టంచేశారు

శ్రీ లంకపల్లి నరసింహారావు అధ్యక్షతన ఈ ప్రతినిధివర్గంవారు ఈ నెల తొమ్మిదవ తేదీన మద్రాసులో శ్రీ మాధవమీనన్‌ను కలుసుకున్నారు. గత కొన్ని నెలలుగా పశ్చిమ గోదావరి మిల్లర్లు బ్రాడ్ గేజ్, మీటర్ గేజ్ వ్యాగనుల కొరతవల్ల ఎలాంటి చిక్కులకు లోను అవుతున్నదీ ఈ అధికారికి ఈ ప్రతినిధివర్గంవారు సుస్పష్టం చేశారు. పశ్చిమ గోదావరిలో 170 పెద్ద బియ్యం మిల్లులు కలవని, ప్రతిమిల్లులోను ఎసమతి కొనవలసిన బియ్యపు నిల్వలు పేరిగి పోతున్నవనికూడా చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లాలో సాలుపాడువునా మూడుపంటలు పండిస్తారని, మిగులు పంట యావత్తు రైళ్లమీదనే ఎసమతి కొనలసి వుందనికూడా వివరించారు.

బియ్యం ఎసమతికి వ్యాగనులు కోరుతున్న 27000 ఇండెంటు ఏ విధంగా సేరుకొని వున్నదికూడా రైసుమిల్లర్ల ప్రతినిధులు వివరించారు. జిల్లాలో రెండవపంట అప్పుడే మార్కెట్‌కు వచ్చిందని, ధారాళంగా వ్యాగనులు సప్లయి చేసి, నిల్వవున్న బియ్యం ఎసమతికి సౌకర్యం చూపవలసిన రైసుమిల్లుల పరిశ్రమ తీవ్రమైన నష్టానికి గురికాగలదని హెచ్చరించారు. అన్ని స్టేషనుల నుంచి వ్యాగనుల సప్లయిని కూడా కోరారు.

శ్రీ మాధవమీనన్ వీరు చెప్పిన విషయాలన్నీ శ్రద్ధగా విని, పైన చెప్పిన విధంగా రైల్వేశాఖకు గల ఇబ్బందులను వివరించారు. అయినప్పటికి సప్లయి పేచీవున్న ఇండెంట్లన్నింటి అవసరాలు తీర్చడానికి ప్రయత్నించగలమని వాగ్దానంచేశారు.

బియ్యం వ్యాపారంలో తీవ్ర సంక్షోభం

తెనాలి, మే 11: "ఆంధ్రనుండి బియ్యం ఎసుమతి వ్యాపారంలో తీవ్ర సంక్షోభం దేర్పడింది. బియ్యం ఎసమతులకు ఇండెంటులు కూడ పెట్టుకొనరాదని దక్షిణ రైల్వే నిరయించడం, పరిస్థితిని చక్కబరచటానికి దక్షిణరైల్వేకు యిక చేతగాదు అనే విషయాన్ని ధృవపరుస్తున్నది" అని గుంటూరుజిల్లా అభివర్తక సంఘ కార్యదర్శి శ్రీ కె. శోశెయ్య ఒక ప్రకటన చేశారు.

ఈ రోజు విజయవాడ డివిజన్ మొత్తంమీద బియ్యం ఎసుమతికై ముప్పయివేల పైచిలుకు వ్యాగన్లు కావాలని యీ 30 వేలలో కొన్ని 1960 నవంబరునుండి అలాగే వున్నాయని, పరిస్థితి రాను రాను క్షీణిస్తున్న దేకాని, మెరుగుపడటంలేదనికూడా ఆయన తన ప్రకటనలో అన్నారు. కేంద్ర ఉపమంత్రి వ్యాగన్లు తియారుకు ఆర్డరు యిచ్చాము యిక ఫర్వాలేదంటున్నారు కాని ఆ వ్యాగన్లు మూడవ ప్రణాళిక అంతంలో గాని రావు కనకని ఆర్డర్లతో పనులు కావు. ఉన్న వ్యాగన్లను సక్రమంగా వినియోగించాలి బొగ్గు, సిమెంటు, తదితర ముడిపదార్థాలకిస్తున్నమాత్రం ప్రాధాన్యతను బియ్యం ఎసుమతులకుకూడా ప్రభుత్వం ఇవ్వకపోవడం విచారకరం" అని శ్రీ శోశెయ్య విమర్శించారు.

కెనెడీ - క్రుశ్చేవ్ సమావేశం

శాలింగర్ వ్యాఖ్య

వాషింగ్టన్, మే 14: అధ్యక్షుడు శ్రీ కెనెడీ, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ల మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నదన్న వార్తపై, అమెరికా అధ్యక్షుని భవన పత్రికా వ్యవహారాల కార్యదర్శి శ్రీ పీరీశాలింగర్ రేడియోప్రసంగంలో వ్యాఖ్యానిస్తూ "అలాంటి సమావేశానికి ప్రస్తుతం పథకం వేయలేదు." అని చెప్పారు శ్రీ సెలింగర్.

వచ్చే నెలరంథిలో కెనెడీ-క్రుశ్చేవ్ సమావేశం జరగాలని అమెరికా అభిలషించినది 'నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ' పేర్కొన్నది.

1683 కొత్త కంపెనీల నమోదు

1960-61 లో

న్యూఢిల్లీ, మే 14: భారతలో 1960-61 లో రు 287 కోట్ల అధికృత మూలధనంతో 1683 క్రొత్త కంపెనీలు నమోదు చేసుకుపడినట్లు అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రస్తుత కంపెనీల చట్టము అమలు జరిపిన మొదటి సంవత్సరంలో నమోదయిన వాటికి రెండు రెట్లు 1960-61 లో క్రొత్త కంపెనీలు నమోదు చేయబడినవి. 1959-60 లో 1452, 1958-59 లో 1095 కంపెనీలు నమోదు చేయబడినవి.

1960-61 లో నమోదు చేయబడిన వాటిలో 158 ప్రభుత్వరంగంలోని కంపెనీలు. 1580 ప్రవేటు కంపెనీలు. ప్రభుత్వరంగంలోని 158 కంపెనీల అధికృత మూలధనము రు 157 కోట్లు. ప్రవేటు కంపెనీల మూలధనము రు 130 కోట్లు.

1960-61 లో 17 ప్రభుత్వ కంపెనీలు (పూర్తిగా ప్రభుత్వానికి చెందినవి) నమోదు చేయబడినవి.

ద్వితీయ ప్రణాళికలో కూడా నమోదయిన వాటితో మొత్తము దేశంలో నమోదు చేయబడిన కంపెనీలు 6039 వీటిలో 447 ప్రభుత్వ కంపెనీలు. 5592 ప్రవేటు కంపెనీలు. 50 లక్షలకు మించిన అధికృత మూలధనము (ఒక్కొక్కదానికి) కల కంపెనీలు 328.

ప్రాంతీయవారీగా 2114 కంపెనీలు పశ్చిమ ప్రాంతములోను, 1390 దక్షిణ ప్రాంతంలోను, 1159 ఉత్తర ప్రాంతంలోను నమోదు చేయబడినవి.

వివిధ దేశాలలో సమ్మెల తగ్గుదల

న్యూఢిల్లీ, మే 15: అంతర్జాతీయ కార్మిక సంఘం ఇటీవల సేకరించిన లెక్కలవల్ల, గత కొన్ని సంవత్సరాలలో ప్రపంచంలోని పెక్కు దేశాలలో కార్మికుల తగాదాలు సెప్టెంబరులో దగ్గిన తగ్గి తగ్గుముఖం పట్టాయని తేలింది.

ఫ్రాన్సులో 1959 లో జరిగిన సమ్మెలో 84 శాతం వారంలోపున పరిష్కరించబడ్డాయి. 54 శాతం రోజులోపలగా. 17 శాతం గంటలో పరిష్కరించాయి ఈ సంఘం డైరక్టర్ జనరల్, శ్రీ జేవిడ్ హెచ్ నల్లదీచేసిన ప్రకారం, స్వీడన్, బ్రిటన్, అమెరికాలాంటి దేశాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా వుంది ఈ దేశాలలో అధికంగా సమ్మె నిధులు ఏర్పాటుచేయబడి వుంటాయి. అందువల్ల కార్మికులు ఎంతకాలమైనా ఇబ్బంది లేకుండా సమ్మెచేయగలగడం అటువంటి దేశాలలో సమ్మెలు నెలతరబడికూడా సాగుతాయి.

శ్రీ జేవిడ్ ఈ నివేదికను త్వరలో జరుగనున్న సంఘ వార్షిక సమావేశంలో సంతరూరుచేశారు. ఏది ఎలావున్నప్పటికీ, మొత్తంమీద సమ్మెలు తగ్గుముఖం పడుతున్నాయని, ఇటీవలి సంవత్సరాలలో స్కాండినేవియా దేశాలు, ఆస్ట్రేలియా, కెనడా, పశ్చిమ జర్మనీ భారతదేశం, నెదర్లాండ్స్ తదితర దేశాలలో కార్మిక తగాదాలు చాలా శాతం తగ్గాయని తెలుస్తున్నది.

గవర్నమెంటు లోనులలో వ్యవసాయదారులకు మాత్రం

తగ్గింపు ధరలు

F1, 14, B. H. P. ఒరిజినల్ రస్టన్ యింజన్లు, పార్టులు, సెంట్రిఫ్యూగల్ పంపులు స్టాకునుండి సప్లయి చేయబడును.

రస్టన్ రస్టన్

వివరములకు:- Greaves Cotton & Co., Ltd. వారి అధీకృత డీలర్లు

ది అగ్రికల్చరల్ & యిండస్ట్రియల్ ఇంజనీరింగ్ కో

స్టాకు నెం. 176 మిల్లు స్టోరు, మెయిన్‌రోడ్, కాకినాడ. MILL STORES

కాకినాడ - ఏబారు స్టాకునుండి సప్లయి చేయబడును.

దక్షిణ రైల్వే

బొంబాయి, కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మధ్య వేనవి శెలవుల ఎక్స్‌ప్రెస్ స్పెషల్సు

27-5-1961 తేదీన బొంబాయినుండి కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌కు, 29-5-1961 తేదీన కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌నుండి బొంబాయికి బయలుదేరునట్లు ప్రకటింపబడిన ప్రత్యేక రైళ్లు రద్దుచేయబడినవి.

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు



స్నానం చేయాలంటే హమామ్‌తో చేయాలి

హమామ్

కుటుంబంలో అందరికీ ప్రీతికరమైన సబ్బు

...మరియు చాలా కాలము వాడుటకు పనికి వస్తుంది

టాటా ఉత్పత్తి

THY-6 TEL

ఆంధ్ర విశ్వవిద్యాలయం

బి. ఎస్. సి. (ఆనర్సు) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 14: గత ఏప్రిల్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ దిగువ పరీక్షలలో ఆయా నంబర్లగల విద్యార్థులు వుత్తీర్ణులయ్యారు.

బి. ఎస్. సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్ష

పార్టు II జూలజీ (మెయిన్)

మొదటి తరగతి: 542 544 555.

రెండవ తరగతి: 543 545 546 547 549 554.

మూడవ తరగతి: 548 551.

550 నంబరు ఫలితాన్ని దరిమిలా ప్రకటిస్తారు.

యం. ఎస్. సి. డిగ్రీ పరీక్ష (ప్రీవియస్)

జూలజీ

700 టు 709.

జర్మన్ అనువాదం ఫలితాలను తరువాత ప్రకటిస్తారు.

పూనాలో గాలివాన

పూనా, మే 14:—పూనా పట్టణంలో నేటిసాయంత్రం విపరీతంగా వర్షం కురిసింది. అంతకుముందు గాలి దుమారం తీవ్రంగా వీచింది.

కార్మికులలో విశ్వాసాన్ని కల్గించాలంటే, ప్రస్తుతము పరిష్కరించబడని ఉద్యోగుల కోర్కెల పరిష్కరించే అధికారమిస్తూ ప్రత్యేక ట్రిబ్యునల్ ను ప్రభుత్వము నియమించాలి ఎందుకంటే ప్రభుత్వరంగంలో పారిశ్రామిక సంబంధాల అజ్ఞాయిత్తి అధికారాలకు సంబంధించి చేయబోయే శాసనములో ఈ విషయమై స్పష్టమైన అభిప్రాయము లేదు. శాసనం చేయడం అలస్యమవటం వల్ల మధ్యవర్తిత్వ న్యాయస్థానాల తీర్పును వెంటనే అమలు జరుపాలని ట్రిబ్యునల్ నిశ్చయించాలి. తీర్పును సవరించాల్సి వస్తే అలాంటి సవరణలు ఏకపక్షీయంగా జరుగరాదు.

పెరిగిపోతున్న ధరలను ప్రభుత్వం అదుపుచేయలేకున్నది. సకాలంలో ధరల అదుపుచేయడానికి చర్యలు తీసుకొనకపోతే కార్మికోద్యోగుల ప్రమాణాలు క్షీణిస్తాయి; ఫలితంగా వారి సామర్థ్యము, నైతికతలలో ప్రతికూలత ఏర్పడుతుంది. ఎక్కువ చౌకదుకాణాలను ప్రారంభించాలి. ప్రభుత్వ ఎగుమతి, పన్ను విధింపు విధానాలను సామాన్య వ్యక్తికి సహాయం చేకూరే విధంగా పునః పరిశీలించాలి.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు జరిపిన సమ్మెవల్ల ప్రభుత్వం, ఉద్యోగులు గుణపాఠం నేర్చుకోవాల్సి వుంది. ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవిగాను, తగినట్లుగాను వుండాలి. మధ్యవర్తిత్వ న్యాయసంఘాల ద్వారా లేక సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి ప్రయత్నించాలి. బాధ్యతాయుతమైన ట్రేడ్ యూనియన్‌లు ముఖ్యమైనవి."

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎ. పి. శర్మ ఉపన్యసిస్తూ "కార్మిక విధానంలో చూపుతున్న అలక్ష్యానికి స్వస్తి చెప్పవలసిందని, కార్మికులను తాత్కాలికంగా తీసుకొని పంపివేసే పద్ధతికి ప్రభుత్వం స్వస్తి చెప్పించాలి" అని కోరారు.

చంద్రుడినిచేరే సాధనం

అమెరికాచే నిర్మాణం

వైనాలేక్ (కాలిఫోర్నియా), మే 14: రాకెట్ శక్తికల ఒక మృదువైన సాధనాన్ని సృష్టించినట్లు అమెరికా నౌకాశాఖ నేడు వెల్లడి చేసింది. చంద్రలోకాన్నిగాని, మరే ఇతర గ్రహంవున్న చోటునుగాని మానవుడు ఎప్పటికైనా చేరగలిగితే ఈ ప్రయాణ సాధనం తప్పనిసరిగా అవసరమవుతుంది.

ఈ సాధనంపై ఇంకా అంతరిక్ష ప్రయోగం జరుపబడలేదు. ఇది ఎంత ఎత్తుమీదకైనా విహరించి రాగలదని, వేగాన్ని స్వయంగా కావల్సినంత మేరకు తగ్గించుకోగలదని తెల్పబడింది. ఈ యంత్రం, చంద్రుని సమీపంలోని శూన్యసమీపంలో మృదువుగా దిగటానికి బాగా పనిచేస్తుంది.

పశ్చిమ లావోపట్ల పాశ్చాత్యుల వైఖరి

సిహనౌక్ విమర్శ

న్యూఢిల్లీ, మే 15: లావోస్ మహాసభలో పాల్గొనేందుకు వైనే వెడుతూ గతరాత్రి కొద్దిసేపు పాలం విమానాశ్రయంలో ఆగిన కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోత్తమ్ సిహనౌక్ విలేఖరులతో ముచ్చటిస్తూ పశ్చిమ్ లావోసు గుర్తించడం పాశ్చాత్య రాజ్యాలకు లాభదాయకం కాదని, అయితే తటస్థ లావోస్ ఏర్పడేందుకు వారు సకాలంలో చర్య తీసుకోకపోవడంవల్ల పదవ కాలాలను జారవిడుచుకున్నారని అన్నారు.

ఇప్పుడు పాశ్చాత్య రాజ్యాలవారు లావోస్ నిజస్థితిని గ్రహించడం తప్ప గత్యంతరం లేదంటూ అది జరగకపోతే యుద్ధం కొనసాగి లావోస్ సమూలంగా నాశనమై పోగలదని హెచ్చరించారు.

పశ్చిమ్ లావో యిప్పుడు లాభప్రదమైన స్థితిలో వుండడానికి కారణం పాశ్చాత్యులు చేసినదేనిప్పిందా లేదన్నారు. మరి కొంతసేపటికి సిహనౌక్ న్యూఢిల్లీకు బయలుదేరివెళ్లారు.

బీహారు శాసనసభకు ఉపఎన్నిక

పాట్నా, మే 15: గోపాల్‌గంజ్ నియోజకవర్గమునుండి బీహారు శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో విద్యామంత్రి శ్రీ సత్యేంద్రనారాయణ్ సిన్హా ప్రజాసోషలిస్టుపార్టీ ప్రత్యర్థి శ్రీ హరి శంకర్ ను ముఖాముఖిపోటీలో 16 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించినట్లు అధికార నివేదికద్వారా తెలుస్తోంది. పోలింగు నిన్న జరిగింది.

నెల్లూరుకు పోలియో మందు సరఫరా

అసిస్టెంటు డైరెక్టరు రాక

నెల్లూరు, మే 15: రెండు వేల మోతాదుల పోలియోమందు తీసుకొని ప్రాంతీయ ప్రజారోగ్య అసిస్టెంటు డైరెక్టరు డాక్టరు హస్సుద్దీన్ ఇక్కడికి వచ్చారు. పట్టణంలో పదికేంద్రాలు ఏర్పాటుచేసి కేంద్రానికి 200 మోతాదుల చొప్పున పంపారు. షుమారు 8 వేలమంది పిల్లలు చికిత్స నిమిత్తము వచ్చారు. కొన్ని కేంద్రాలలో పురపాలక సంఘం సభ్యులు శ్రీ వి. అనంతరామయ్య, పి. నరసింహంచెట్టి పిల్లల చికిత్సకు తోడ్పడుతున్నారు.

వాతావరణం

మద్రాసు, మే 15: తెలంగాణాలోను మద్రాసు రాష్ట్రంలోను చెదురుగా ఉరుములు చినుకులు పడ్డాయి. రామగుండంలో ఒక సెంటి మీటరు వాన పడింది. అత్యధికోష్ణం 42 డిగ్రీలు రామగుండంలో నమోదు అయింది. రేపు సాయంత్రంవరకు తెలంగాణాలో ఉరుములు మెరుపులతో స్థానికముగా వర్షించవచ్చు. మద్రాసులో అప్పుడప్పుడు చినుకులుపడి వాతావరణం మబ్బుగా వుంటుంది.

రైతులకు సూచన: 17 వ తేదీ ఉదయంలోగా తెలంగాణా లోట్టు ప్రాంతాలలో ఒక మోస్తరుగను, ఆంధ్రప్రదేశ్ లోని మిగిలిన జిల్లాలలో కొన్ని చోట్ల స్వల్పముగాను ఉరుములతో కూడిన వర్షం పడవచ్చు.

గన్నవరంలో 38 డిగ్రీలు, హైదరాబాద్ లో 36 డిగ్రీల పేడి నమోదు అయింది. ఇవాళ మధ్యాహ్నం తీసిన లెక్కలనుపరించి మద్రాసులో గాష్ట ఉష్ణోగ్రత 34 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 28.2 డిగ్రీలు. ఆర్ద్రత 71% వుంది.

జనపనార మిల్లు కార్మికుల జీతాలు

ఏలూరులో నిరాహారదీక్ష

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 14: ఏలూరులోని జనపనార మిల్లులోని కార్మికులకు నారిజీతే నిర్ణయసంఘంవారు చేసిన నిష్పాక్షుల ప్రకారం మిల్లు యజమానులు తాత్కాలిక సహాయం యివ్వడానికి నిరాకరించినందుకు నిరసనగా, మిల్లులోని 5 విభాగాల తాలూకు కార్మిక నాయకులు ఈ నెల 8 వ తేదీనుండీ నిరశనవ్రతం జరుపుతున్నారు. వారిపేర్లు (1) అల్లంకి పాపకాలు (2) బీలావెంకటేశ్వరరావు, (3) బొల్లినేని నరసింహులు (4) కందివెంకటేశ్వరరావు, (5) కొవ్వాన నరసింహారావు.

ఈ ఐదుగురు మిల్లు ఎదుట పందిరిలో నిరశనవ్రతం చేస్తున్నారు. వారి ఉద్యమానికి సహాయపూర్వకంగా కార్మికులు ప్రతిరోజూ ఊరిలో ఊరేగింపులు జరుపుచున్నారు. ఏలూరులోని బీడా, పొగాకు, తోళ్ళపరిశ్రమ, మ్యునిసిపాలిటీ, ఆస్పత్రి, రిక్షా కార్మిక సంఘాలు కూడా ఈ కార్మికులపట్ల తమసానుభూతి ప్రకటించారు.

ఈ విధమైన తాత్కాలిక సహాయం కలకత్తా, విశాఖపట్టణాలలోని మిల్లుల వారు తమ కార్మికులకు యిచ్చారనీ ఏలూరు, గుంటూరులలోని మిల్లులవారు మాత్రం యివ్వడానికి నిరాకరించారని, ఈ విషయమై చాలా సార్లు సంప్రతింపులు జరిపి, అవి విఫలమైన తరువాత కార్మికులు ఈ నిరశన తలపెట్టారని కార్మికుల తరఫు ప్రముఖులొకరు చెప్పారు.

మిల్లు యజమానులప్రతినిధిని ప్రశ్నింపగా, కలకత్తా, విశాఖపట్టణాల మిల్లుల వారు తాత్కాలిక సహాయం యిచ్చిన మాట వాస్తవమేకాని, ఆ మిల్లులకూ, ఏలూరు గుంటూరు మిల్లులకూ చాలా తేడా ఉన్నదన్నారు. ఆ మిల్లులలో ఒక జనపనార మగ్గం పని చేయవలె నంటే 8½ మొదలు 4 గురు కార్మికులు మాత్రమే పని చేస్తారు. ఏలూరు గుంటూరు మిల్లులో ఆపనికొరకే 6 గురు కార్మికులను నియమింపవలసి వస్తోంది. అదీకాక ఏలూరు మిల్లువారు ఏటారు 12 వేల ఖరీదుగల బట్టలు కార్మికులకు పంచుతారు. ఏలూరు మిల్లు, దేశంలోని మిల్లు లన్నిటికన్నా చిన్నది అగుట వల్లనూ, దీని నుండి సరకును చాలా దూరంలో ఉండుటవల్లను, ఖర్చులు అధికముగా అగుటవలన, కార్మికుల కోరిక నిరాకరింపవలసి వచ్చిందన్నారు.

భార్యకు కత్తిపోటు: భర్త ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, మే 10: భార్యను హత్యచేసిన భర్త వేంగాపోతున్న లారీకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. కృష్ణమరాజు అనే ఆయన ఇక్కడకు 16 మైళ్ళదూరంలో వున్న మందలపర్రులో భార్య సుబ్బమ్మను కత్తితో పొడిచినట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత ఆయన గణపవరం-చేబ్రోలు మధ్య వేగంగా పోతున్న లారీకిందపడి అక్కడికక్కడే మరణించాడు. (స్వ. వి.)

రోడ్డురవాణా సంస్థ బస్సులకు రష్యన్ డీసెల్ ఆయిల్

నాలుగు నెలల్లో పూర్తిగా ఐ. ఒ. సి. ద్వారా సరఫరా

హైదరాబాద్, మే 15: ఆంధ్రప్రదేశ్ రోడురవాణా సంస్థ తాలూకు ప్రయాణికుల బస్సులన్నీ హైదరాబాద్, సికింద్రాబాద్, ఇరుగుపొరుగు జిల్లాలలో పూర్తిగా రష్యన్ డీసెల్ నూనెతో నడుస్తున్నాయి.

భారతదేశములో రష్యన్ డీసెల్ నూనె దిగుమతి విక్రయం భారత ప్రభుత్వ నూనెకంపెనీ (ఐ. ఒ. సి) ద్వారా జరుగుతోంది.

ఒక్క హైదరాబాద్‌కు మాత్రము నగరబస్సు సర్వీసుకు కావలసినన్నా నెను అంతా ఐ. ఒ. సి సరఫరా చేస్తున్నట్లు కనిపిస్తున్నది.

ప్రస్తుతము 700 బస్సులకు రష్యా నుంచి ఐ. ఒ. సి. దిగుమతి చేసిన మేలి రకము హైస్పీడు ఆయిల్‌ను వాడుతున్నట్లు తెలుస్తోంది. పాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్ లోని రోడ్డురవాణా సంస్థ బస్సులన్నింటికి నూనె సరఫరా చేసే బాధ్యతను ఐ. ఒ. సి. స్వీకరించనున్నారు. రష్యన్ డీసెల్ ఆయిల్ వాడకము ప్రారంభమై మూడు నెలలు అయింది. బొంబాయిలోని ఐ. ఒ. సి. కేంద్రమునుండి రోడ్డురవాణా సంస్థకు సగటున నెలకు 2 లక్షల గాలనులనూనె అందుతోంది.

కొత్తగ ఏర్పడిన ఈ ప్రభుత్వ నూనె విక్రయ సంఘం మేలిరకము డీసెల్ నూనెను చౌకగా సప్లయి చేస్తున్నారు. ఇందువలన రోడ్డు రవాణా సంస్థకు నూనె క్రింద అయ్యేఖర్చు అనేక లక్షల వరకు తగ్గవచ్చని అనుకుంటున్నారు.

మైసూరురాష్ట్ర ముస్లిం సమావేశం

హుబ్లీ, మే 14: నేటి మధ్యాహ్నం ఇక్కడ మైసూరురాష్ట్ర ముస్లిం సమావేశం తన రెండురోజుల సమావేశాన్ని సమాప్తం కావించింది. ముస్లిమ్‌ల శ్రేయస్సుగూర్చి పాటుపడే నిమిత్తం సమావేశం రాష్ట్రంలోని అన్నిభాషా కొల ప్రతినిధులతో ఒక కార్యనిర్వాహక సమితిని ఏర్పాటు చేసింది. సమితి అధ్యక్షుడుగా శ్రీ హాజి ఆర్. హెచ్. సుడ్వాలా ఎన్నుకోబడ్డారు.

సమావేశం ఒక తీర్మానంలో ముస్లిములకు రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలో సముచితమైన స్థానాన్ని యివ్వాల్సిందిగా రాష్ట్ర కేంద్రప్రభుత్వాలను అభ్యర్థించింది. పబ్లిక్ సర్వీసు కమీషన్‌లో ముస్లిం సభ్యులనుకూడా ప్రవేశపెట్టాలని సమావేశం కోరింది.

మైసూరులోని భారత వైద్యకళాశాలలో యునానీ కోర్సును తీసివేయటం పట్ల సమావేశం తన తీవ్రసంతాపం వెలిబుచ్చి దాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని సమావేశం కోరింది.

మైసూరులోని భారత వైద్యకళాశాలలో యునానీ కోర్సును తీసివేయటం పట్ల సమావేశం తనతీవ్ర సంతాపం వెలిబుచ్చి, దాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరింది. మరొక తీర్మానంలో సమావేశం మైసూరురాష్ట్రి వేతనచట్టాన్ని బొంబాయి కర్నాటక్ ప్రాంతానికి కూడా విస్తరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

శానిటరీ ఇన్‌స్పెక్టరుపై కౌన్సిలర్ దౌర్జన్యం

నెల్లూరు, మే 15: మునిసిపలు శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ టి. రంగస్వామిని ఆఫీసుపని చూసుకుంటూవుండగా పురపాలక సంఘం సభ్యుడు డాక్టరు రామచంద్రారెడ్డి ఆయనను కొట్టి, మీదపుమిద్దె వేసి, దస్త్రాలను వీధిలో పారవేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేరింది. ఈ సంగతిని పురపాలక సంఘం అధికారులకు కూడా తెలియజేయబడింది.

మార్కెటు ఊడ్చేవానిని మార్చినందున ఈ సంఘటన జరిగినట్లు విచారించగా తెలియవచ్చింది.

తాడేపల్లిగూడెంలో పశువుల ఆసుపత్రి

తాడేపల్లిగూడెం, మే 9: తాడేపల్లిగూడెంలో ఎవ్వరైనా ఒకఎకరం భూమిని విరాళంగా ఇచ్చే పశువుల ఆసుపత్రిని నెలకొల్పడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నట్లు తెలుస్తున్నది. ఈ ఆసుపత్రి నిర్మాణానికి 45,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు.

* * *

పెంటపాడు సమితిలోని ముద్దాపురంలో ఒకపాఠశాల భవనానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాబ్జీ నీడు (ఎం.ఎల్.ఎ) ప్రారంభోత్సవం చేశారు.

పెంటపాడు శాసనసభ్యుడు శ్రీ సి. ఎస్. వి. మూర్తిరాజు దర్శిపర్రు, బోడిపాడు అగ్రహారం, కొనిపాడు గ్రామాలలో స్థానికాభివృద్ధి కార్యక్రమాలకింద నిర్మించిన పాఠశాలల భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ పసల సత్యనారాయణ, శ్రీ వి. దాని రెడ్డి (కాళిపాడులో) ఈ సభలకు అధ్యక్షత వహించారు.

శ్రీ విశ్వేశ్వరయ్య

బెంగుళూరు, మే 15: కొద్దికాలంగా ఎక్కిళ్ళతో బాధపడుతున్న శ్రీ మోతుగుండం విశ్వేశ్వరయ్యను మైసూరు తాత్కాలిక గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసా నేటి సాయంత్రం పరామర్శించారు.

నేడంతా శ్రీ విశ్వేశ్వరయ్య ప్రశాంతంగా నిద్రించారనీ ఇంతవరకూ ఆయనను బాధించిన ఎక్కిళ్ళు ఆగిపోయాయనీ తెలుస్తున్నది.

ప్రాజెక్టులమీద కేంద్రం ఆదేశాలు

రాజ్యాంగరీత్యా చెల్లవని తెన్నేటి వివరణ

విజయవాడ మే, 15: "కేంద్రప్రభుత్వానికి రాజ్యాంగ రీత్యా అంతర రాష్ట్రీయ నదీజలాలను అదుపుచేసే అధికారం వుందికాని, అలాంటి నదీజలాల వినియోగానికి సాంప్రదాయంగా చిరకాలంగా వుంటున్న పద్ధతులను కాదనగల అవకాశంలేదు" అని ఆంధ్రప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంను చెడిచ్చుట కలుసుకొని ప్రశ్నించగా చెప్పారు. ఇరిగేషన్ అనేది రాష్ట్రప్రభుత్వాధికారానికి చెందిన అంశమని, కనుకనే ఏ ఇరిగేషన్ కార్యక్రమాన్ని నిలుపు చేయమని కేంద్రశాఖ ఆదేశించడంలో అర్థం లేదని "ఇలా ఇచ్చే ఆదేశం చట్టవిరుద్ధం" అని కూడా అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వున్నది కాంగ్రెసు ప్రభుత్వం కనక కేంద్రం దానిమీద తన అధిపత్యం చెలాయించి అంగీకరింప జేసుకోవచ్చునని భావించవచ్చునంటూ శ్రీ విశ్వనాథం ఇలా అన్నారు:-

"ఇలాంటి అవమానాలను భరించేకంటె, ఆంధ్రప్రదేశ్ దానితోపాటు భారతదేశం అభ్యున్నతికి దోహదమిచ్చే పథకాల విచ్ఛిత్తిలో భాగస్వాములు కావడం కంటె, అంధ్రులందరూ అందులోనుంచి మంత్రులు, శాసనసభ్యులు కాంగ్రెసు నుంచి బయటకురావడం మంచిది. మన సహకారంలేకుండా కేంద్రం వ్యవహరించగలదో మనమూ చూద్దాం."

నదీజలాల ఒడంబడికమ దానికి సంబంధించిన అన్ని ప్రభుత్వాలు ధృవపరచాయని, దీనిని మైసూరుప్రభుత్వం కాదనడం సవ్యంకాదనీ, తన అమోదాన్ని వ్యక్తంచేస్తూ మైసూరు ప్రభుత్వం వ్రాసిన లేఖకూడా కలదని శ్రీ విశ్వనాథం చెప్పారు. మద్రాసుతో పూర్వం చేసుకున్న ఒడంబడికను కాదనరాదనే అదనపు అభ్యర్థనకూడా దానిలో కలదని, ఇప్పుడు తెచ్చినవివాదం కేవలం రాజకీయమైనదనే భావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇరాన్‌లో 4 గురు సేనాపతుల అరెస్టు

టెహరాన్, మే 14: ఇద్దరు మాజీ మంత్రులతోసహా 4 గురు సేనాపతులను అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల అక్రమ వినిమయం నేరాలపై అరెస్టు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అరెస్టయిన సేనాపతులు: జనరల్ మేదిఖాలీ అలాతి మొహమ్మదమ్ (అంతరంగికశాఖ మాజీ మంత్రి; పోలీసు శాఖాధినేత), జనరల్ ఆలీ అక్బరు జార్జమ్ (ఆర్థికశాఖ మాజీ మంత్రి), జనరల్ మాజీ ఆలీకియా (సాయుధ దళాల మాజీ సైన్యాధిపతి), జనరల్ రోహల్లా నెతిప్ (మత్స్య పరిశ్రమ శాఖాధినేత).

న్యాయ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులను 10 మందిని కూడా అరెస్టు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అరెస్టయినవారు చట్టం ప్రకారం విచారించబడతారని కొత్త ప్రధాని శ్రీ ఆలీ అమాని నేడు చెప్పారు.

చట్టా వ్యాపారులు, పార్లమెంటు మాజీ సభ్యులతోసహా మరొక 100 మందిని గత 24 గంటల్లో అరెస్టు చేసినట్లు గృహపడని వార్తలవల్ల తెలుస్తున్నది.

ర వ సేనాపతి శ్రీ మహమ్మద్ దాక్తారిని కూడా అరెస్టు చేసినట్లు టుహరాన్ వర్గాలవారు గత రాత్రి తెల్పారు.

అధికార్ల విందులలో మద్యము యివ్వరాదని ప్రధాని నేడు ప్రభుత్వ శాఖల కన్నిటికి ఉత్తర్వు జారీచేశారు.

జనసంఘం ఎన్నికల సన్నాహం

84 శాసనసభ స్థానాలకు 12 పార్లమెంటు స్థానాలకు పోటీచేసే ఉద్దేశం

హైదరాబాద్, మే 15: వచ్చే సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ జనసంఘం 84 శాసనసభ స్థానాలకు 12 పార్లమెంటు స్థానాలకు పోటీచేయనున్నట్లు రాష్ట్రసంఘం అధ్యక్షుడు శ్రీ జె. నారాయణ నేడు వెల్లడించారు.

కార్యవర్గసమావేశానంతరం పత్రికా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో 6 అసెంబ్లీ స్థానములకు ఒకపార్లమెంటరీ స్థానమునకు పోటీచేయాలని జనసంఘం నిర్ణయించినట్లు శ్రీ నారాయణ తెలియజేశారు.

అఖిలభారత జనసంఘం నిర్ణయానుసారం ప్రదేశ్ సంఘం ఇతరపార్టీలతో ఎన్నికల వప్పందాలకు దిగదని. అయన అన్నారు. అయితే జాతీయకరణ, సహకారవ్యవసాయ విషయంలో దృక్పథము, కార్యక్రమములో సామ్యము వున్నందున స్వతంత్రపార్టీతో 'ఎన్నికల ఏర్పాటు' విషయం పరిశీలించే అవకాశాలు లేకపోలేదని ఈ సందర్భములో స్వతంత్రపార్టి నాయకులతో ఇష్టాగోష్ఠిగా సంప్రదింపులు జరిగాయని కూడా శ్రీ నారాయణ తెలియజేశారు.

పంజాబీ సూబా వుద్యమమును, మద్రాసులో ద్రవిడమున్నేత్రకజగం వుద్యమమును సమర్థించటం ద్వారా స్వతంత్రపార్టీ జోరును విచ్ఛిత్తికి బీజము వేస్తోందని జనసంఘం నాయకుడు తీవ్రముగా విమర్శించారు.

ప్రస్తుతము జనసంఘంలో కొన్ని బందలముండి ముస్లిములు క్రైస్తవులు కూడా సభ్యులుగా వున్నట్లు శ్రీ నారాయణ చెప్పారు.

సత్యసంధుడైన పగటిదొంగ

సామర్లకోటలో పోలీసులతైదశం

సామర్లకోట, మే 12: సామర్లకోట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నాగభూషణరావు నిన్నను ఇక్కడ ఒకరిని పట్టుకొనడంతో విచిత్రమైన విశేషాలు తెలియవచ్చాయి.

అతనిపేరు జంగం జాన్ ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలోని వేట్లపాలెంలో నివశిస్తున్నాడు. అతనికి మంచి దుస్తులమీద ప్రీతి. పగటిపూట సాహసకార్యాలు కొనసాగించడం మీద మోజు. అంతేకాదు. తనను ఎవ్వరైనా ప్రశ్నలు అడిగితే, ఆ తర్వాత ఏమి జరిగినాసరే, నిజమే చెబుతాడు.

అందువులో జాన్ పోలీసులకు తాను పగటిపూట సాగించిన సాహసకృత్యాలన్నీ పోలీసులకు ఏకరువుపెట్టి, కాకినాడ, సామర్లకోట, రాజమండ్రి పౌరులవద్ద దొంగిలించిన ఒక రేడియో, ఒక టేబుల్ ఫ్యాన్, ఒక టేగడి యారస, ఒక టైప్‌రైటర్, మంచిపైలుకి చక్కనిమోట్లు, చీరలు వగైరాలన్నీ పోలీసుల వశపరచాడు. ఈయనవద్ద తాళపు చెవులున్నతి ఒకటివుంది. యజమాని అవసరాన్ని తీర్చడంలో ఆ గుత్తిలో ఏ ఒక్క తాళపు చెవి ఎప్పుడూ విఫలంకాలేదు. ఈయనను పట్టుకొనడంలో కాకినాడ రెండవ పోలీసు స్టేషనుకు చెందిన శ్రీ బి. రామారావుకూడా సహాయపడ్డారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఎం. బి. బి. ఎస్ ఫలితాలు

వాల్తేరు, మే 15: గత ఏప్రిల్-మే నెలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ఈదిగువ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి నంబర్లు:

సెకండ్ యం.బి.బి.యస్ పరీక్ష

పార్టు I (ఫార్మకాలజీ)

828 29 30 31 32 33 34 35 36 37 38 40 43 46 47 48 49 50 51 54 55 56 59 62 63 65 66 67 68 69 70 72 75 76 77 78 79 80 81 82 949 50 51 53 57 59 60 61 62 63 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 86 87 88 89 90 91 92 993 టు 1001 1003 టు 1013 1015 1016 1017 1019 1025.

924 925 956 నంబర్ల ఫలితాలను దరిమిలా ప్రకటిస్తారు.

పార్టు II

మొదటి తరగతి లేదు.

రెండవ తరగతి: 885 886 887 890 891 892 894 895 900 902 903 904 907 909 910 915 916 917 922 టు 946 1027 28 29 30 32 33 35 36 37 40 42 45 46 48 49 51 53 55 57 58 59 60 61 62 63 64 65 68 69 70 71 75 76 77 78 79 80 81 82 83 84 85 86 88 89 90 91 92 93 94 95 96 97 98 99 1100 01 02 03 04 05 06 07 09 10 ఎ 12.

పాథాలజీ బాక్టీరియాలజీ: 889 899 908 912 913 914 920 1024 38 39 44 66 67 72 73.

ఫారెన్సిక్ మెడిసిన్: 897 919 921 1024 26 34 41 43 47 56.

ఫైనల్ యం. బి. బి. ఎస్. పరీక్ష

పార్టు I

ఆప్తాల్‌మాలజీ, ఇ. యన్. టీ.

వ్యాధులు

1113 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 35 36 37 38 39 40 42 43 44 45 46 49 51 53 54 55 56 57 58 88 89 90 1191 92 93 94 95 96 97 98 99 1200 01 02 03 04 05 06 07 08 10 11 12 13 14 15 16 17 18 19 1220 21 22 23 24 25 26 27 28 29 1230 31 32 33 34 37 38 39 1240 43 44 45 46 47 48 49 1251 52 & 1253-A.

పారెన్సిక్ మెడిసిన్: 11 559 మాత్రం.

పార్టు II

మొదటితరగతి: లేదు.

రెండవ తరగతి:-1146 55 57 60 61 62 64 66 67 68 71 72 76 77 78 80 టు 87 1239 44 47 టు 52 54 55 57 58 60 63 64 65 66 68 69 71 73 టు 79 83 84 85 88 89 91 92 95 97 98 99 1301 4 6 టు 18 20 21.

ప్రివెంటివు సోషల్ మెడిసన్: 1145 47 51 52 54 63 65 69 70 73 1234 36 37 38 40 42 43 45 56 59 61 62 67 70 72 81 82 86 87 90 94 13 05.

మెడిసిన్‌లో ప్యాసయినవారు: 1149 50 51 52 54 56 65 69 70 74 75 1236 37 40 46 49 70 72 80 81 82 87 90 93 1302 03.

సర్జిరీలో ప్యాసయినవారు: 1150 51 52 53 65 69 70 1234 35 38 43 59 61 67 70 72 86 87 93 94 1300.

అబ్‌స్టెట్రిక్సు, గైనకాలజీ: 1149 53 56 63 73 1234 37 38 43 56 67 81 1296.

తటస్థరాజ్య సమావేశం

19 దేశాల సమ్మతి

కైరో, మే 15: అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియా అధ్యక్షులు పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని తటస్థ రాజ్యాల అధినాయక ప్రాథమిక సమావేశానికి హాజరు కావడానికి ఇప్పటి వరకు 19 దేశాలు అమోదించాయి. మొత్తం 23 దేశాలకు ఆహ్వానాలు పంపారు. ఆఫ్ఘనిస్థాన్, ఎమెన్, మెక్సికో, వెనిజులాలు ఇంకా సమాధానం పంపలేదు.

మకాలా జైలులో షోంబే నిర్బంధం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయ వార్తలు

లియోపాల్డ్‌విల్లి, మే 14: కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబేను లియోపాల్డ్‌విల్లికి 10 కిలోమీటర్లలోని మకాలా జైలులో బహుశః నిర్బంధించవచ్చునని కోకిల్‌హాత్ విల్లీనుండి నేడిక్కడికి తెలియవచ్చింది.

గత నెలనుంచి శ్రీ షోంబే కాంగో అధికారుల నిర్బంధంలో వున్నారు. పడవలో శ్రీ షోంబేను రేపు యిక్కడికి తేవచ్చునని కొన్ని వర్గాలవారు అన్నారు.

మకాలా జైలు చాలా ఆధునికమైనది. కోకిల్‌హాత్ విల్లీలో శ్రీ షోంబేను మేజిస్ట్రేటులు చాలా సేపు ప్రశ్నించారు. కాంగో కేంద్ర ప్రభుత్వం బాగా ఆలోచించిన తరువాతనే శ్రీ షోంబేను మకాలా జైలులో నిర్బంధించేందుకు నిర్ణయించిందని కోకిల్‌హాత్ విల్లి వార్తలవల్ల తెలుస్తున్నది.

పార్లమెంటు

కాంగో పార్లమెంటును తిరిగి సమావేశ పర్చుటకు అధ్యక్షుడు శ్రీ జోసఫ్ కసవుబూ చేసిన నిర్ణయాన్ని యిక్కడి రాజకీయ, దౌత్య ప్రతినిధి వర్గాలవారు అమోదించారు. పార్లమెంటును సమావేశ పర్చడానికి యిబ్బందులు నెదుర్కోవలసి వస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

షిల్లాంగ్ వద్ద కొండచెరియలో మోటార్ పతనం: నల్గురి మృతి

షిల్లాంగ్, మే 15: నిన్న సాయంత్రం ఇచటికి 10 మైళ్ళ దూరంలో బరపనివద్ద, ఒక బస్సుకు 200, 300 అడుగుల లోతుగల కందకంలో దొర్లి పడింది. ఈ బస్సు గౌహతి-షిల్లాంగ్ కొండమార్గంలో 20 మంది ప్రయాణికులు, బియ్యపు బస్తాలతో ప్రయాణం సాగిస్తూ ఈ ప్రమాదానికి లోనయింది. వెనువెంటనే మరణించినవారు కనీసం నలుగురు వుంటారు. 8 మందికి గాయాలతో ఆస్పత్రికి చేర్చబడ్డారు.

ఇంకొంతమంది మరణించే వుంటారని పోలీసు వర్గాలు ప్రెస్ట్రస్టు విలేఖరికి నేటి ఉదయం వె

సరాలంలో తప్పనిసరి



అ మ్మ ర ము ఒక నెల మాత్రమే

మీ ఇంట్లో ఉన్న ఆడ, దినుమతి లైన, ప్రతి దాంట్లో ఇష్టపడినన, అగ్గు నికి మైన మనిత మేజా గడియారం. కేడి యం తేదీలు చూపే క్యాలెండరుకూడా గలదు. సైజు 5"×4" రు. 22/- మాత్రమే. పోస్టేజి రు. 2/- అవసరము.

VIJAYA RAJAN WATCH Co.,
P.B. No. 3068, BOMBAY-3.

ది ఈస్ట్రన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

స్టెయిట్స్ మద్రాసు

t.s.s. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై నౌక ప్రయాణీకులతో, సింగపూరు, పోర్టు స్వీటన్‌హాం, పెనాంగులనుండి నాగపట్నంనకు 17-5-61 తేదీ ఉదయం 6 గంటలకున్ను, మద్రాసునకు 18-5-61 తేదీ ఉదయం 7 గంటలకున్ను చేరుకొనగలదు. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు జాగ్రత్తగా దిగవలెను. ఏజంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రావర్ అండ్ కంపెనీ,

41, లింగిచెట్టిపిధి, మద్రాసు-1.
ఫోన్: 4972 తంతి: "Eastshipco"

మీ ఆరోగ్యచిట్కాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు. రూ. 3-50.
పోస్టు ఖర్చులుచేరం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)
ముద్రణ శాఖ

హైదరాబాద్, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, అనంతపూరు, కడప, మదనపల్లి సీలుపు నమునరించిరాక!

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గా దత్తశర్మ వైద్య బాహ్య స్వతితో సంప్రదించండి.

1. హైదరాబాదు: 10వ తేదీ (ఉ॥ 10 నుండి 1; సా॥4 నుండి 7) 11 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30; సా॥ 4 నుండి 6) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్, ఫోన్ 5591.

2. రాజమండ్రి: ప్రతినెల 12 (ఉ॥ 11 నుండి సా॥ 3 వరకు) శాంతినివాస్. ఫోన్: 22-A.

3. బెజవాడ: ప్రతినెల 13-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 2 గం॥లవరకు) బెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.

4. గుంటూరు: ప్రతినెల 13 (సా॥ 3 నుండి 6 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు. ఫోన్: 181.

5. నెల్లూరు: ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7-30—12) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100.

6. మద్రాసు: ప్రతినెల 14 వ తేదీ సా॥4-30నుండి 7) 15 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10) 28 వ తేదీ (సా॥ 5నుండి 7); 29 వ తేదీఉ॥ 7-30మ॥ 12-30 వరకు. ఉడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్స్ ఎలియట్స్ రోడ్, మైలాపూరు. ఫోన్: 86461

7. బెంగుళూరు: ప్రతినెల 16-వ తేదీ (సా॥ 4—7) 28 తేదీ (ఉ॥ 7-30 12-30) మద్రాసు ఉడ్ లాండ్స్ హోటల్, నెం. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్: 2161.

8. అనంతపూరు: ప్రతినెల17వ తేదీ (ఉ॥ 7-30నుండి12-30 సా॥3నుండి 5 వరకు) రాయల్‌రిటెరింగ్ రూమ్స్, ధర్మ బిల్డింగ్స్, బళ్లారి రోడ్.

9. కడప: ప్రతినెల 18-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30, సా॥ 3 నుండి 5 వరకు) మునీస్ హోటల్, బోర్డింగ్ & లాడ్జింగ్,

10. మదనపల్లి: ప్రతి నెల 19 వ తేదీ(ఉ॥ 7-30 నుండి 12గంటలవరకు) అశోక హోటల్.

జేబులు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి నిలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండె జబ్బు, మతిభ్రమ, అతిశ్రమ వ్యాధులు, శ్వేతకుష్టు, నరముల బలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు. మరియు యితర ప్రమాదకరమైన వ్యాధుల కన్నింటికి చూడండి.

Navratan Kalpa Pharmacy

Printed and Published for Nagesvara Rao Estates (Private) Ltd., by T. Radhakrishna at the Andhra Prabha Press, 47 Thambuchetty Street Madras-1. Editor S. Sambhu Prasad: Phone: Madras 4544 & 21747, Hyderabad 3703.

సత్యం; శివం సుందరం

టాగూర్ ప్రబోధించిన మతమని రాధాకృష్ణన్

భువనేశ్వర్, మే 14: టాగూర్ జయంత్యుత్సవ స్మృతి చిహ్నంగా సాంస్కృతిక కార్యక్రమాలకొరకు రూ 10 లక్షలతో నిర్మించిన 'నవీంద్ర మండపాని'కి నేటిరాత్రి ఇక్కడ ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

1894 లో ఒరిస్సాలోని కటక్ జిల్లాలోవున్న హందుహా రాష్ట్రంలో వ్రాసిన 'చిత్రాంగద' అనే టాగూర్ నాటకాన్ని ప్రారంభోత్సవానంతరం 'మండపం'లో ప్రదర్శించారు.

టాగూర్ రచనలన్నీ భారతీయ సంస్కృతితో నిండివున్నాయని శ్రీ రాధాకృష్ణన్ తెలిపారు.

విజ్ఞానులయినవారు, మతాన్ని తిరస్కరించడం గర్వకారణంగా భావించి వ్యక్తిగతానందంతో, బ్రతుకులు నిరాశనిస్పృహల భావపంగళలోతో క్రింగులుతూవున్న కాలంలో టాగూర్ మతాభివ్యక్తితను ప్రబోధించారు. అంకారబంధురమయి, కులవర్గపూరితమయి వర్గాలమధ్య వంతెనలు నిర్మించి సమాజకలతలు పురిగొల్పే మతం కాదది. ఆమతానికి వున్నది అత్యుత్తమ ఏకైకలక్ష్యం 'సత్యం శివం సుందరం' అన్నారు శ్రీ రాధాకృష్ణన్.

ఇంధనంగా సహజ వాయువు ఉపయోగం

న్యూఢిల్లీ, మే 13: దేశ వాణిజ్య మరియు పారిశ్రామికాభివృద్ధిలో ఇంధనంగా సహజ వాయువు ఉపయోగాలను ఎక్కువ ప్రచారంలోకి తేవలసిందిగా కేంద్ర మంత్రులు, ఇంధన శాఖలమంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు "ఆయిల్ సలహా సంఘం"ను కోరారు.

సలహాసంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ "భారత్‌లో సత్వర పారిశ్రామికాభివృద్ధి జరగడంలో పెట్రోలు, డీసెల్ ఆయిల్ వగైరాల వాడకం పెరుగుదలను బాగా గమనించిన తరువాతనే ఉత్పత్తి యితర అంచనాలు వేయాలి" అని శ్రీ మాలవీయా అన్నారు.

హిల్లరీకి రెడ్‌క్రాస్ విమానం లాయం

కాట్మాండు, మే 12: ఎవరెస్టు శిఖరాధిరోహకుడు, సర్ ఎడ్మండ్ హిల్లరీ, ఎవరెస్టు సమీపంలో ఒక పర్వతారోహక జట్టుకు నాయకత్వం వహించి సోమవారంనాడు స్వల్పమైన రక్తనాళ వ్యాధికి లోనయ్యారు. శ్రీ హిల్లరీ 15,800 అడుగుల దిగువన వున్న క్యాంపుకు మింగ్‌బో పర్వతం పైగా దిగి వస్తున్నానని భావింపబడుతున్నది. నేటి సాయంకాలానికి వారింకా దిగువకు చేరలేదని వార్త. వారిని రేపు లేదా రెడ్‌క్రాసు విమానం క్రిందకుతీసుకుని వస్తుందని నేడిక్కడ నివేదింపబడింది.

శ్రీ హిల్లరీ, బ్రిటిష్, అమెరికా, న్యూజిలాండ్ దేశాల మిశ్రమ జట్టుకు నాయకత్వం వహించి 27,790 అడుగుల ఎత్తులోని మకలు పర్వతాన్ని ప్రాణవాయువులేకుండా ఎక్కబోగా వ్యాధిగ్రస్తులయ్యారు. వ్యాధి ఏ మాత్రం తీవ్రంగాలేదని బుధవారం రాత్రి వార్త తెలిశాక వారి పరిస్థితి ఎలావుందో తెలియరాలేదు.

అంతర్జాతీయ రెడ్‌క్రాసు పంపిన హార్నెట్ విమానం నేడు మింగ్‌బో పర్వతంపై దిగబోయింది. ఈ విమానం, శ్రీ హిల్లరీ ఆ పర్వత గ్రామీణులకు కాసుకగా నిర్మిస్తున్న పాఠశాలకు కావలసిన సామగ్రిని తీసుకుని వస్తున్నది. అవసరమైతే శ్రీ హిల్లరీని కూడా ఎక్కించుకు రావటానికి ఈ విమానం పంపబడింది. రేపు మరొకసారి ఆ పర్వతంపై దిగటానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ హిల్లరీ కొట్మాండుకు వెళ్ళాలనుకుంటున్నాడో లేదో తెలియలేదు. వారికి స్వస్థత చిక్కితే ఇక్కడేవుండి, పర్వతారోహణ కొనసాగించవచ్చునని తెలుస్తున్నది.

సాంద్రసేద్య శిక్షణ సమావేశము

న్యూఢిల్లీలో ఈనెల 16 నుండి 4 రోజులపాటు యీ కార్యక్రమానికి సంబంధించిన కేంద్రప్రభుత్వోద్యోగులు విదేశ సాంకేతికుల 'శిక్షణసమావేశం' జరుగుతుంది. 20-వ తేదీన సాంద్ర వ్యవసాయ కార్యక్రమం ప్రవేశపెట్టబడిన 7 రాష్ట్రాల (పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఆంధ్ర, మద్రాసుల వ్యవసాయశాఖ కార్యదర్శుల సమావేశం జరుగుతుంది.

సాంద్రవ్యవసాయ కార్యక్రమంక్రింద సాధించే అభివృద్ధిఅంశాలపై 'శిక్షణ సమావేశం'లో వ్యాసాలు చదువుతారు. సాంద్రసేద్య కార్యక్రమలక్ష్యాలు, ఉద్దేశాలు, పద్ధతులు, విధానాలు, పంచాయతీరాజ్ సంస్థల పాత్రతి మూడవ ప్రణాళికనుబట్టి యీ కార్యక్రమంక్రింద ఆహారోత్పత్తి లక్ష్యాలు, పరిశోధనా విస్తరణలు, పెట్టుబడి, ఋణాలపై సమావేశం చర్చిస్తుంది.



మందపంలోని రబ్బరు ఆసనంమీద పడుకుని కృత్రిమంగా కల్పించిన అంతరిక్ష పరిస్థితులను ఎదుర్కొంటూ తర్వీదు పొందుతున్న ఒక అంతరిక్ష అభ్యర్థి మొన్న అమెరికా అంతరిక్ష యాత్రిలో ఉపయోగించిన రాకెట్‌లో కూడా ఇటువంటి పరికరాలన్నీ ఉన్నవి.



విద్యార్థులు శ్రీ మంతెన వీరన్న ఓడయార్ గారికి యిటీవల పెనుగొండలో సన్మానం జరిగినది.

సామర్లకోటలో పంటకూచి

ఏడుగురు మరణం: విరివిగా టీకాలు

సామర్లకోట, మే 12: ఇక్కడ మనూచివ్యాధివల్ల ఏడుగురు మరణించారు. ప్రస్తుతం ఈ వ్యాధి అదుపులోకి వచ్చింది. ఆరోగ్య సిబ్బంది విరివిగా టీకాలు వేసి, తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కమిషనర్ శ్రీ బి. బాలకృష్ణారావు ముందుగానే జాగ్రత్త వహించి, ఈ వ్యాధి ప్రబలకుండా నిరోధక చర్యలు తీసుకున్నారు. శ్రీ గోవిందరాజులు అనే ఆరోగ్యశాఖ ఉద్యోగిని ఇందుకోసం ప్రత్యేకంగా నియమించారు. (స్వ. బి)

డా. విశ్వేశ్వరయ్య

బెంగుళూరు, మే 14: డా. ఎం. విశ్వేశ్వరయ్య పరిస్థితి నేడు కొంతగా నయంగావుందని వారి అంతరంగిక వైద్యుడు డా. బి. నంజప్ప ప్రకటించారు. డా. విశ్వేశ్వరయ్య తీర్ణకోళ్ళ వ్యాధితో బాధపడుతున్నారు. గత రాత్రి వారు నిద్రపోయారు. ఏమైనప్పటికీ బహునింపాదిగా కోలుకుంటున్నారని వైద్యుడు విల్లడి చేశారు.

మహాత్ముని సందేశం విస్మరిస్తే దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదం

పూనా గాంధిభవన్ ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి నెహ్రూ హెచ్చరిక

పూనా, మే 14:—

"గాంధీజీ బోధలు దేశానికి స్వరాజ్యసముపార్జనా శక్తిని మాత్రమే కల్పించలేదు. దేశ సమైక్యతా సాధనను శీఘ్రతరం చేశాయి. ఈ మహత్తర సమైక్యతా సందేశాన్ని మనం విస్మరిస్తే ఎంతో కష్టపడి సంపాదించుకున్న మన స్వరాజ్యానికే మనం ప్రమాదం తెచ్చిపెట్టినవారమౌతాము" అని ప్రధాని నెహ్రూ నేడు అన్నారు.

గాంధీ స్మారకనిధి రాష్ట్రశాఖవారు కోత్‌రుడ్‌లో 2 లక్షల వ్యయంతో నిర్మించిన గాంధీభవన్ సూత్రభవనానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ గాంధీజీ సందేశం భారతదేశానికేకాక ప్రపంచానికే శ్రేయోదాయకం కాగలదని ఆశించారు. గాంధీజీఆశయ ప్రచార సాధనంగా గాంధీభవన్ వినియోగపడగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

'గాంధీజీ ప్రవచనాల పుస్తకాలు కిట్టల్ల మాత్రమే ప్రయోజనంలేదు. ఆ ప్రవచనాలలోని మహాత్ముని అంతర్యాన్ని మనం గ్రహించి ఈ పరిణామ ప్రపంచంలో గాంధీజీ ఆశయాలను ఎంతో గొప్పగా ఆచరణలో పెట్టగలమా అని ఆలోచించాలి.

కుల మత భాషా రాజకీయ తత్వాలవల్ల మనం ఎదురం అనే విషయాన్ని మన శ్రేయస్సును మనం విస్మరించటం జరుగుతోంది. మనమంతా భారతపౌరులం. మన జాతీయత ఒకటి. ఈ ముఖ్య విషయాన్ని విస్మరిస్తే మంచిని సాధించటానికి మనం చేస్తున్న కృషి దబ్బతింటుంది. అంటూ శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ఇంతకుముందు ప్రధాన మంత్రికి స్వాగతం చెప్పుతూ అఖిలభారత గాంధీ స్మారకనిధి అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గాంధీ ఆశయ ప్రచారం నిమిత్తం అన్ని రాష్ట్రాలలోనూ గాంధీ భవన్‌లు నిర్మితం కాగలవని అన్నారు. పూనాలో ఇంతవరకూ మూడు గాంధీ మ్యూజియంలు (ఢిల్లీ, మధుర, బొంబాయి) కలవనీ, త్వరలోనే మరినాలుగు మ్యూజియంలు గాంధీ స్మారక నిధివారు నిర్మించనున్నారనీ ఆయన అన్నారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ప్రసంగిస్తూ ప్రధానమంత్రి ప్రక్కనే ఉన్న జాతీయఓషధీభవనంలో ఒక 'ఆశోక' మొక్క నాటవలసిన ఉందనీ, కాని వానజల్లువల్ల ప్రధాని అక్కడ కువచ్చి జాలకపోవటంతో ఆయన ఆశీస్సులకొరకు మొక్కనే గాంధీభవనకు తీసుకొని వచ్చామనీ అన్నారు. గాంధీభవన్ ప్రక్కనవున్న 20 ఎకరాల స్థలంలో జాతీయ ఓషధీ భవనం పెంచాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించిందనీ, ఈ భవనంలో ఒక ఆయుర్వేద పరిశోధనా కేంద్రాన్నికూడా స్థాపిస్తారనీ ఆయన అన్నారు.

అంతట ప్రధానమంత్రి 'మొక్క నాటటానికి నేను వనంవద్దకు వెళ్ళవలసి ఉండగా మొక్క వద్దకువచ్చి వెళ్ళింది' అని ఇలా క్లుప్తంగా అన్నారు. 'ఇప్పుడు మనకు కొంత ఇబ్బందికలిగినా వానలుపడటం శుభసూచకం' అని శ్రీ నెహ్రూ అన్నారు.

గాంధీ స్మారకనిధి రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్ ఉమాశంకర్ శ్రీ నెహ్రూకు గాంధీజీపై నెహ్రూ వ్రాసిన వ్యాసాల సంకలనాన్ని బహూకరించారు.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్, ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్, తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరైనారు.

కలాసెహ్రూ హాస్టల్‌కు శంకుస్థాపనలు

ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడికి సమీపంలోఉన్న హిందూ పద్ద కమూనెహ్రూ హాస్టల్‌కు శంకుస్థాపన చేశారు.

కొద్ది నిమిషాలకు శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేస్తారనగా ఒక పెద్దగాలి దుమారం ప్రారంభమైంది. ఆ వెంటనే కొద్దిపుబ్బులు ఆకసాన్ని క్రమ్మకున్నాయి. ఉరుములు మెరుపులతో జడివాన జోరున కురియసాగింది. ప్రధాని నిలువెల్లా పూర్తిగా తడిసిపోయారు. అనేక పర్యాయాలు ప్రధానమంత్రి అక్కడచేరిన ప్రజల నుద్దేశించి ప్రసంగించ ప్రయత్నించారు కాని వర్షాధిక్యతవలన ఆ ప్రయత్నం విరమించుకోవలసి వచ్చింది.

ఈ హాస్టల్ను భారతి దళిత సేవా సంఘంవారు రెండులక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. రాజ్ భోజ్ ఒక ప్రకటనచేస్తూ ఈ హాస్టల్‌లో కులమతి వివక్షత లేకుండా పందుమంది ఆడపిల్లలకు సదుపాయం ఉంటుందని వివరించారు. ఈ సంఘం వారు ఇలాంటి 7 హాస్టళ్ళను ప్రస్తుతం నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు.

హాస్టల్ నిర్మాణంలో ప్రధానమంత్రి బోధిస్తోన్న, వర్మార్ శ్రీ శ్రీ ప్రకాశ్ అశోక మొక్కను, ముఖ్యమంత్రి శ్రీ చవాన్ మామిడి మొక్కను నాటారు.

మొక్కల నాడీ వ్యవస్థ

మాస్కో, మే 14: జంతువులలోనూ, మనుషులలోనూ గల నాడీ వ్యవస్థ లాగనే మొక్కలలోకూడా పనిచేసే వ్యవస్థ ఒకటి వున్నదని సోవియట్ శరీర విజ్ఞాన శాస్త్రవేత్త ఇవాన్ సుసర్ అభిప్రాయపడుతున్నారు. వృక్ష శరీర శాస్త్రంలో గత ఇరవై సంవత్సరాలనుండి పరిశోధన జరుపుతున్న యీ శాస్త్రవేత్త, ఈ వ్యవస్థ వృక్షమంతటా వున్నదనీ, అది చెట్టులో ఒక భాగంనుండి ఇంకొక భాగానికి సమాచారం అందిస్తుందనీ విశ్వసిస్తున్నారు. ఈ వ్యవస్థకు నాడీ వ్యవస్థకుండే ప్రధాన లక్షణాలన్నీ వున్నాయని ఈ శాస్త్రజ్ఞుడు అనేక ప్రయోగాల ద్వారా నిరూపించారు.

ఈ శాస్త్రజ్ఞుడు జరిపిన ఒక ప్రయోగంలో నీరులేక పోవడం వల్ల ఆకులలో ఆహారం తయారయే ప్రక్రియ అంతరించిన కొరగాంగా ఎండిపోయిన దాని పెట్టకు నీరు పోయగా, మళ్ళీ ఆకులలో ఆహారం తయారవడం వెంటనే ఆగిపోయింది. అయితే పెట్టకు పోసిన నీరు ఆకులకు ఆలస్యంగానే చేరింది.

చెట్టులో గంటకు 19 20 మీటర్ల వేగంతో వ్యాపించే విద్యుత్ ప్రేరణలు సమాచార వాహకాలుగా పని చేస్తాయని ఆచార్యుడు భావిస్తున్నారు.

గోధుమల దిగుమతి

భారతదేశానిదే అగ్రస్థానం

న్యూఢిల్లీ, మే 14: ఆసియా ప్రపంచమంగా 1960 లో ఎక్కువగా గోధుమలను దిగుమతి చేసుకొనే ప్రాంతమే అయింది. ఈ విషయంలో ఈ ప్రాంతం పశ్చిమ యూరప్‌కంటె మించిపోయినట్లు 1961 సంవత్సరం సమీక్షలో ప్రపంచ ఆహారసంస్థ వెల్లడించింది.

మార్చి 15 వరకు అందిన భోగట్టా ఆధారముగా తయారుచేసిన ఈ నివేదికలో ఆసియాదేశాలలో బియ్యం విషయంలో స్వయం సమృద్ధము గావాలనే ధోరణివలనను గోధుమల దిగుమతి తరుగుదల వలనను ఆర్థిక వనరుల సమానపంపణీకి, బియ్యం దిగుమతి చేసుకునే దేశాలలో ఆర్థిక అభివృద్ధికి అవాంతరం రాకుండా జాగ్రత్త తీసుకొనుట అవసరం అని కూడా తెలియజేశారు.

ప్రపంచములో వ్యవసాయోత్పత్తి విలువలలోను, పరిమాణంలోను అంతర్జాతీయ వ్యాపారం 1959 కన్న 1960 లో అధికముగావున్నట్లు కూడా ఈ సమీక్ష ద్వారా తెలుస్తున్నది. అయితే 1960 లో వ్యవసాయ వస్తువులు ధరలు తగ్గినట్లు, వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసేదేశాల వ్యాపారం మందగించగా వున్నట్లు, ఇంతలో పరిస్థితులు మారే అవకాశము లేనట్లు కూడా ప్రపంచ ఆహారసంస్థ నివేదిక ద్వారా తెలుస్తోంది.

కుష్ఠురోగుల పిల్లల సంక్షేమం

సిమ్లా, మే 18: కుష్ఠురోగుల పిల్లలకు ఆరోగ్యకరమైన పరిసరాలను కల్పించేందుకు, కుష్ఠురోగులకు చికిత్సానంతరం పునరావాసం కల్పించేందుకు దేశంలో కృషిచేస్తున్న సంస్థలకు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి (బోర్డు) ఉదారంగా విరాళాలు యిస్తుందని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నేడిక్కడ చెప్పారు.

విచ్ఛిన్నకర శక్తులను అరికట్టే బాధ్యత

మేధావులదేనని పూనా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవసభలో నెహ్రూ విజ్ఞప్తి

పూనా, మే 14: విచ్ఛిన్నకర శక్తులకూ సంకుచిత తత్వాలకూ దేశంలోని మేధావులు ఎదురునిలిచి శాస్త్రీయ ఆలోచనా విధాన సహాయంతో దేశీయభావ సమైక్యతను సాధించాలని ప్రధాని నెహ్రూ నేడు పూనా విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవంలో ఉద్బోధించారు.

ప్రధాని నెహ్రూకు 'డాక్టర్ ఆఫ్ లిటరేచర్' బిరుదు ప్రదానం చేయటానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ 'మతి సంబంధమైనవి కానీయండి, భాషా పరమైనవి కానీయండి, రాష్ట్రీయత్వ తత్వానికి చెందినవి కానీయండి—ఈ విచ్ఛిన్నకరశక్తులు మన ప్రాచీన ఆటవిక నాగరికతకు చిహ్నాలుగా మిగిలి ఉన్నాయి.' అని అన్నారు.

విశ్వవిద్యాలయాధ్యక్షులు, మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ప్రధానికి గౌరవపట్టా ప్రదానం చేస్తున్న వాక్యాలు సంస్కృతంలో విరచితమైనాయి. ఈ పత్రికలో ప్రధానమంత్రి రాజకీయ సారస్వత రంగాలలో చేసినసేవ ప్రపంచ దేశాల మధ్య స్నేహానికి అవగాహనను పెంపొందించటానికి ఆయనచేస్తున్న కృషి కలకాలం జ్ఞాపకం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"మన సమాజంలో ఉన్న ఈ కులతత్వ మేమిటి? అది ఆటవికి నాగరికతా చిహ్నం."

"ఒకానొక కాలంలో వర్ణవ్యవస్థకు ఒక ప్రత్యేకమైన గొప్పదనం మంచి ఉన్నాయి. కాని ఆధునిక సమాజంలో వర్ణవ్యవస్థకు తావు లేదు. ఈ ప్రాతఆచారాల ప్రభావం భారతీయ మనస్తత్వాన్ని తీర్చిదిద్దటంతో భారతీయ సమాజం పురోగతిలేకుండా నిలచిపోయింది." అని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశంలోని విచ్ఛిన్నకరశక్తులు బాగా వేళ్ళు పాతుకో లేదని అంగీకరిస్తూ ప్రధానమంత్రి ఆ శక్తులు త్వరలోనే అంతరిస్తాయనే ఆశా భావాన్ని వెల్లడించారు. అయితే ఆధునిక సమాజంపై పురోగతికి ఈ శక్తులు అడ్డువస్తున్నాయని ఆయన అన్నారు.

"పాశ్చాత్య నాగరికతను గుడ్డిగా అనుసరించాలనే వాళ్ళలో నేను ఒకడిని కాదు. ఆ నాగరికతలో నాకు నచ్చని అనేక విషయాలు లక్షణాలుఉన్నాయి. అయితే మొత్తం మీద ఆ నాగరికత మానవజాతికి పర్వతోముఖంగా ప్రముఖంగా తోడ్పడింది. ఈ విషయాన్ని మనం అభినందించాలి.'

'భారతీయసమాజం వెనుకబడిఉంది. ఇందునుండి భారత్ బయటపడాలి. ప్రస్తుతం మనదేశం అనుభవిస్తున్న అనేక బాధలు ఇక్కట్లు ఈ వెనుకబడినతనం నుండి సంక్రమించినవే. దేశాన్ని ప్రస్తుత ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దటానికి ఆధునిక శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత దేశంలోని మేధావులది. ఆధునిక ప్రపంచంలో ఎదుటబడి సమాజం ఆదర్శనీయం కాదు. దేశం వెనుకబడినస్థితినుండి పంకెలు త్రెంచుకొని పురోగమించాలి. ఈ కార్యాన్ని సాధించటానికి శాస్త్రసాంకేతికాభివృద్ధే శరణ్యం.'

భావసమైక్యతను సాధించగలిగితే భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు ఒవగూర గలదు. ఈ సమస్యపై శాస్త్రీయ దృక్పథంతో పరిష్కారాన్ని సాధించాలి. కుల మత తత్వాలతో పోరాడాలని మనం అంతా అంటాం. కాని ఆ పోరాటం సాగించేటప్పుడు మనం ఇతర కులాల మతాలవారి తత్వాలతో పోరాడితేనే కాని మనలోని కుల మత తత్వాలతో కాదు.

ప్రస్తుత సందర్భంలో జాతీయత అత్యంత ప్రధానమైంది. కాని జాతీయత మన గమ్యం కాజాలదు. మరి అంతిపురోగమించి అంతర్జాతీయతను సాధించాలి. జాతీయత లేనిది అంతర్జాతీయత సాధించటం కష్టం. అంతర్జాతీయతలో ప్రవేశించే మన స్వత్వం ప్రత్యేక గుర్తు మరిచోట పాతుకోవలసి ఉంది.

ప్రపంచంలో తీవ్రమైన వైప్లావిక పరిణామం సంభవిస్తున్నది. అసదృశ వేగంతో శాస్త్ర సాంకేతికరంగాలు విస్తృతి చెందుతున్నాయి. శాస్త్రీయ దోహలకన్నా వాస్తవాలు అత్యంత ఉత్తేజకరంగా ఉన్నాయి. ఈవాస్తవాలను అంగుకోవటం ఎలా?

ప్రజల ఆలోచనా పరిధిలో మార్పు తెచ్చి వారి అలవాట్లను మార్చవలసింది మేధావులు. దేశప్రజలను సరిగా అలోచించి మార్గం చూపించవలసిన వారువారే. వారుగూర్చిన చేపరిష్కారాల విషయంలో ఏకీభావం లేకపోవచ్చు.

చైనాలో 98 వేల ఎకరాల గోధుమ పంట నాశనం

హాంగ్‌కాంగ్, మే 18: ఏప్రిల్, మే మాసాలలో తుపానుగాలులు వచ్చినతగు వాతి మాదాత్తుగా ఉష్ణోగ్రత పడిపోవడంతో పాంటుంగ్ రాష్ట్రంలో సుమారు 98 వేల ఎకరాలలోని గోధుమ పంట నాశనమైందని సమకూరిన వార్తా సంస్థ నేడు పేర్కొన్నది.

పాంటుంగ్, కియాంగ్ సులలో ఇళ్లు, చేపలు పట్టుకునేందుకు ఉపయోగించే పడవలు తుపాను గాలులవల్ల దెబ్బతిన్నవని తెలుస్తున్నది.

టెండరు నోటీసు

దిగువ కనబరచిన UNICEF బండ్లు మరియు విడిభాగములు టెండర్లద్వారా అమ్మకమునకు గలదు. వాటి వివరములు క్రింద తెలుపబడినది.

బండి రిజిస్టర్ నెం.	మోడల్, తయారైన సం॥ వగైరా.	బండిని తనిఖీ చూచుకొను తోట
1. ADV 401	బిల్లిస్ నేచర్ వాగన్ 4×4-75 1954 మోడల్ కుడిచేతిడ్రైవ్	హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, BCG కాంపైన్, పట్టాభిపురం. గుంటూరు.
2. ADV 400	-డిటో-	
3. APX 8049	-డిటో-	అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (BCG & SHS) ఫిరోజ్ పుర్, తుల్ జాఫిరన్ ఎదురు. హైదరాబాద్.
4. ADC 947	-డిటో-	
5. ADC 948	-డిటో-	
6. ADC 958	బిల్లిస్ CJ 3b జీప్ 1954 మోడల్ ఎడమ చేతి డ్రైవ్.	హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, BCG కాంపైన్, కర్నూలు.
7. ADC 946	-డిటో-	

విడిభాగములు (ఉపయోగము లేనివి)

1. టైర్లు	85 నెంబర్లు	అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (BCG & SHS) ఫిరోజ్ పుర్, తుల్ జాఫిరన్ ఎదురు. హైదరాబాద్.
2 ట్యూబులు	48 ,,	
3. బ్యాలరీలు	17 ,,	

పై తెలిపినవాటిని కొనదలచినవారు పైకనుబరచిన స్థలములలో తనిఖీ చూచుకొనవచ్చును. సీలు వేసిన టెండర్లను UNICEF ఏరియా రిప్రజంటేటివ్, UNICEF హౌసు 11 తొలిభాగ్, న్యూఢిల్లీ-3 వారికి తేది 31-5-61వ గాని లేక అంతకు పూర్వముగాని చేరునట్లు పంపవలెను. ఎక్కువ మొత్తం పాటదారునికి UNICEF వారిచే అమ్మబడును.

షరతులు, నిబంధనలు:

టెండర్లు పంపదలచినవారు డిపాజిట్టుక్రింద బండ్లకు రు. 500/- (రూపాయలు ఏడువందలు) విడి భాగములకు రు. 100/- (నూరురూపాయలు) విడిగా బ్యాంకు డ్రాఫ్టుద్వారా, UNICEF న్యూఢిల్లీ-3 వారిపేర, టెండరుతోపాటు పంపవలెను. అమ్మకం పూర్తి అయినతర్వాత సెక్యూరిటీ డిపాజిటు వాపసు యివ్వబడును. అంగీకరింపబడిన పాటదారునకు పై అయిటములు అమ్మకమునకుగాను బాకీ మొత్తమును UNICEF వారిచేతనుండి టెండరు అంగీ